తీన్మార్
తెలుగు దినపత్రిక

# విపక్ష రాష్ట్రాలపై మోడీ వివక్ష

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మన ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాలకు నిధులు, పన్నుల వాటాల బదలాయింపులో తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేరళలో వామపక్ష ఫ్రంట్, తమిళనాడులో డిఎంకె, పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలో తృణమూల్ కాంగ్రెస్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ, జార?ండ్ రాష్ట్రంలో జెఎంఎం నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాలు అధికారంలో వున్నాయి. పన్ను వాటాల బదలాయింపులో మోడీ ప్రభుత్వ వివక్షా పూరిత వైఖరికి నిరసనగా ఈనెల 7న కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ నేతృత్వంలో ఆ రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా జరిపారు. ఆ మరునాడు కేరళ సిఎం పినరయ్ విజయన్ నాయకత్వాన వామపక్ష ఫ్రంట్ నేతలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం నుండి న్యాయమైన వాటా కోసం ఢిల్లీలో అదే చోట ధర్నా చేయడం సంచలనం కలిగించింది. రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ప్రతిపక్షాలు ఏకం కాకుండా కకావికలు చేయడమే కాక ఆ ప్రభుత్వాలు మెరుగైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు చేయకుండా అడ్డుకొని బలహీన పరచడానికి రాజ్యాంగబద్ధంగా ఆ రాష్ట్రాలకు బదలాయించాల్సిన నిధులలో కోత విధించడం ప్రతిపక్షాలకు ఆగ్రహ కారణమైంది. ఈ నిరసనలు కేంద్రానికి కొంత కలవరం కలిగించాయి. జాతిని విచ్ఛిన్నం చేసే ఇలాంటి నిరసనలు తగవని ప్రధాని వ్యాఖ్యానించారు.ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని, ఇందులో ఎలాంటి వివక్షకు తావులేదని, తమ ప్రమేయం ఏమీ ఉండదని, దక్షిణాది రాష్ట్రాలపై ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ వి.సోమనాథన్ వివరించారు. గుజరాత్ నుండి రూ. 40 వేల కోట్ల మొత్తం కేంద్రానికి అందగా అందులో 2.5% మాత్రమే కేంద్రం నుండి పన్నుల వాటాగా వచ్చిందని నరేంద్ర మోడీ 2008లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నపుడు వ్యాఖ్యానించి సంచలనానికి తెర తీశారు. కేంద్ర పన్నుల వాటాను 32 నుండి 50 శాతానికి పెంచాలని కూడా అప్పట్లో నరేంద్ర మోడీ డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా నీవునేర్పిన విద్యయే నీరజాక్ష అన్నట్లు అవే డిమాండ్లను ముందు కు తెచ్చారు.ఆర్థిక సంఘాల సిఫార్సుల గణాంకాలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలకు 2014 15 లో పన్నుల వాటా బదలాయింపులు 18.62 శాతం కాగా, అది 2021 -22 నాటికి 15.8 శా తానికి తగ్గాయి. 15వ ఆర్థిక సంఘం తొలి ఏడాదిలోనే దక్షిణాది రాష్ట్రాలకు నిధులు 18.5 శాతానికి తగ్గడం చూస్తే అందుకు తీసుకున్న ప్రాతిపదికలు ప్రశ్నార్థకం అయినవేనని భావిస్తున్నారు. 14, 15 ఆర్థిక సంఘాలు జనాభా, జనగణన ఆధారంగా పన్ను లు, నిధుల బదలాయింపును నిర్ధారించాయి. పన్నుల బదలాయింపులకు జనాభాను ప్రాతిపదికగా తీసుకోవడాన్ని దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకించాయి. జనాభాను ప్రాతిపదికగా తీసుకుని 2024- 25 తాత్కాలిక బడ్జెట్లో 25 కోట్ల జనాభా గల యుపికి మొత్తం నిధులలో 18 శాతం కేటాయించారు. డబుల్ ఇంజిన్ సర్కారు (కేంద్రంలో మోడీ, యుపిలో యోగీ) అధికారంలో ఉండటమే అందుకు కారణం. యుపిలో 80 లోక్‌సభ స్థానాలుఉన్నందున మోడీ వరుసగా ప్రధాని కావాలంటే అక్కడ పువ్వు పార్టీ అధిక స్థానాలు గెలవడం రాజకీయ అవసరం. 2014లో 72, 2019లో కమలం పార్టీ 72 స్థానాలు గెలిచిన విషయం గమనార్హం. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులకు 4 శాతం, కర్నాటకకు 3 శాతం, తెలంగాణకు 2 శాతం, కేరళకు ఒక్క శాతం మాత్రమే నిధులు కేటాయించారు. 2021- 22లో కేరళ రెవెన్యూలో 38.44 శాతం కేంద్రం నుండి పన్నుల ఆదాయం బదలాయింపు ద్వారా లభించింది. 16 వ ఆర్థిక సంఘం వివిధ రాష్ట్రాలలో వాస్తవిక దృక్పథంతో పరిస్థితులను అవగాహన చేసుకుని మెరుగైన పనితీరు కనబరచిన దక్షిణాది రాష్ట్రాలకు మేలు చేసే విధంగా ఆయా రాష్ట్రాలతో, ఆర్థిక, ప్రణాళికావేత్తలతో చర్చించి తగు విధివిధానాలను రూపొందించుకోవాలి. దేశంలో 2022- 23 ఆర్థిక సంవత్సరంలో వసూలైన రూ. 16.27 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నుల్లో మహారాష్ట్ర నుంచి రూ. 6.14 లక్షల కోట్లు, ఢిల్లీ నుండి రూ. 2.12 లక్షల కోట్లు, కర్నాటక నుండి రూ. 2.05 లక్షల కోట్లు, తమిళనాడు నుండి 1.07 రూ. లక్షల కోట్లు వసూలు అయ్యాయి. మౌలిక సదుపాయాలు, ఉద్యోగ, ఉపాధి కల్పన, వాణిజ్య పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, జిడిపి వృద్ధికి తోడ్పడే పట్టణాభివృద్ధి, నగరీకరణకు ఈ రాష్ట్రాలు పెట్టిందిపేరు. అలాంటి మెరుగైన ఫలితాలు సాధించిన అభ్యుదయ రాష్ట్రాలకు నిధులు తగ్గించి, యుపి 25 కోట్లు, బీహార్ 13 కోట్లు, మధ్యప్రదేశ్ 6 కోట్లు, రాజస్థాన్ 6 కోట్ల జనాభాలో ముందున్నా ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉద్యోగ ఉపాధి కల్పనలో వెనుకబాటుతో మందగమనమే.

అలాంటి ఎదుగూ బొదుగూ లేని రాష్ట్రాలకు ఎక్కువ నిధులు, మెరుగైన ఫలితాలు సాధించిన అభ్యుదయ రాష్ట్రాలకు తక్కువ నిధులివ్వడం దేశ పురోగతికి తోడ్పడదు. కేంద్రం జిఎస్‌టిని అశాస్త్రీయంగా అమలు చేయడం వల్ల 201724 మధ్య కర్నాటకకు రూ. 59,294 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టినపుడు శాసన సభలో తెలియజేశారు.

# వందల కోట్లు మార్కెట్ భూములు కబ్జా

- రికార్డులు సరిలేనందున ఆక్రమించుకుంటున్నారా..!
- వ్యవసాయ మార్కెట్ భూములకు రక్షణ ఏది
- రెచ్చిపోతున్న భూ బకాసురులు
- కోట్లు విలువైన భూములను అప్పనంగా అమ్ముకుంటున్నారా..!
- కబ్జాలకు కేరాఫ్‌గా మదనాపురం
- అధికారులు అమ్యామ్యాలకు ఆశ పడి హారతి కర్పూరంలా వందల ఎకరాల భూములు
- అక్రమార్కుల చెరలో ప్రభుత్వ భూములు
- జోలపాట నిద్ర నటిస్తున్న అధికారులు
- భూములను కాపాడండి ప్రజాసంఘాలు మేధావులు







దేవరకద్ర ప్రతినిధి, 21(తీన్మార్ న్యూస్): దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్నట్లు కబ్జా కోరులు రెచ్చిపోతున్నారు. రికార్డులు సరిలేనందున ప్రభుత్వ భూములను కబ్జాకోరులు ఆక్రమించుకుంటున్నారు.ఇదే అక్రమార్కులకు కొండంత ధైర్యంగా మారింది. ఎలాంటి భయం లేకుండా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం వ్యవసాయ మార్కెట్ భూములు1952 సంవత్సరంలో మదనాపురం మార్కెట్ కు రెండవ బొంబాయి గా మంచి పేరు ఉండడంతో వనపర్తి రాజ్య రామేశ్వరరావు 353 ఎకరాల భూమిని మార్కెట్ కు గిఫ్ట్ గా డొనేషన్ చేశారు. ఒకప్పుడు అది వ్యవసాయ మార్కెట్ ప్రభుత్వం భూమి కానీ అది ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తుల పరం, అవాక్కయ్యారా ఇది ముమ్మాటికీ నిజమే అంటున్నారు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు. కొన్నేళ్ల కిందట వరకు ప్రభుత్వ భూమిగా చెలామణి అయిన భూమి ఉన్నట్టుండి ప్రైవేట్ గా మారిందని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మండలంలో భూ బకాసురులు రెచ్చిపోతున్నారు. జాగా కన్పిస్తే పాగా వేసేస్తున్నారు. అధికారులకు ఆమ్యామ్యాలు ఎరజూపి రికార్డులు తారుమారు చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ భూములు, పోరంబోకు, అసైన్డ్,గ్రామ కంఠం భూములను ఆక్రమించేస్తున్నారు. వనపర్తి జిల్లా, మదనాపురం మండలం కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం జోల పాటలో నిద్రనటిస్తున్నారు. అధికారుల అండదండలతో అక్రమార్కులు దీనికి దొంగ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌లు జరిపినట్లు సమాచారమని మండలంలో ఎక్కడ చూసినా మాటలు వినిపిస్తున్నాయని ప్రజలు చెప్పుకుంటున్నారు.

ఆక్రమణలకు గురైన ఖరీదైన మార్కెట్ భూములను గుర్తిస్తారా లేదా అని ప్రజాసంఘాలు మేధావులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులు ప్రైవేట్ వ్యక్తుల పేర్ల మీద మార్పులు చేశారని తెలుస్తోంది. రికార్డులు సరిలేనందున ప్రభుత్వ భూములను కబ్జాకోరులు ఆక్రమించుకుంటున్నారని ప్రజలు ఆరోపణలు ఎందుకంటే ఈ కబ్జాలు చేసే వారికి ఓ ప్రజాప్రతినిధి అండదండలు ఉండడమే కారణమనేది జగమెరిగిన సత్యం కొంతమంది ప్రజా సంఘాలు ఇదేంటని ప్రశ్నిస్తే లక్షలు పెట్టి అధికారులను మచ్చిక చేసుకున్నాను అనిబహిరంగంగానే మాట్లాడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# వ్యవసాయ పంట పొలాల్లో అక్రమ వెంచర్లు

## పెద్దల అండతో జోరుగా దందా

తుర్కపల్లి, ఫిబ్రవరి 21(తీన్మార్ న్యూస్): వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం కోసం నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనధికార వెంచర్లపై కఠిన చర్యలు తీసుకునే నాథుడే లేకపోవడంతో మూడు వెంచర్లు ఆరు ప్లాట్లుగా యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల రెవెన్యూ శివారులోని గందమల్ల గ్రామంలో పంట పొలాలను ఫామ్ ల్యాండ్ గా చేసి విక్రయిస్తున్నారన్న ఆరోపణతో అప్రమత్తమైన మండల ఎంపిఓ వెంటనే పంచాయతీ కార్యదర్శికి నోటీసు ఇవ్వగా వెంచర్ లో హద్దు రాళ్లను నిర్వాహకుల చేత తొలగించి నోటీసులు కూడా ఇచ్చారు. కానీ కొంత కాలం తర్వాత సదరు యజమాని నుండి ధరణి లో వ్యవసాయ భూమి గా కొంత మంది పేర్ల మీద మార్పిడి చేసి రియల్ దందాకు తెర తీశారు. మళ్ళీ అదే





పనిగా హద్దు రాళ్లను ఏర్పాటు చేసి ప్లాట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా అనుమతి లేని స్థలంలో ప్లాట్లు చేసి అమాయక ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. అధికారుల అండదండలతో వ్యవసాయ భూములను గుంటలు, గుంటలు గా మార్పిడి చేయడం తోనే వ్యాపారులు రియల్ దందాలకు పాల్పడుతున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది వరకే ఇట్టి భూమిపై నోటీసులు ఇచ్చిన అధికారులే మళ్ళీ అదే భూమిని వ్యవసాయ భూమిగా ధరణి పోర్టల్ లో పట్టాలు చేయడంతో రియల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.హాట్ కేకుల్లా ప్లాట్లు యాదాద్రి టెంపుల్ సిటీ గా చూపుతూ ప్రధాన రహదారి వెంట ఇరువైపులా రోజు రోజుకు వెంచర్లు వెలుస్తున్నాయి. మండలంలో వ్యాపారానికి, రవాణాకు మాదాపూర్, మల్కాపూర్, తుర్కపల్లి, పల్లెపహాడ్, గొల్లగూడం, రాంపూర్, రుస్తాపూర్, వెంకటపూర్, దత్తాయి పల్లి, వెల్లిపల్లి, ఇబ్రహీంపూర్, వీరారెడ్డిపల్లి, తిరుమపూర్, కొండాపూర్, కావడమే కాకుండా చుట్టూ పది గ్రామాల ప్రజలు సైతం అటు జిల్లా కేంద్రానికి వెళ్లాలన్న ఇటు నియోజకవర్గ కేంద్రాన్ని వెళ్లాలన్న యాదాద్రికి రాక తప్పదు. అందుకే ప్రజలు గ్రామ పరిసర రెవెన్యూ శివార్లు ప్లాట్లను కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. వెంచర్ వేయడంతో అనుమతుల సంగతి పక్కన పెడితే హాట్ కేకుల్లా ప్లాట్లు అమ్ముడవుతాయి. నాల లేదు ప్రభుత్వ ఆదాయానికి గండి అగ్రికల్చర్ భూములను నాన్ అగ్రికల్చర్ భూములుగా మార్చకుండానే ఇష్టారాజ్యంగా వెంచర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతోనే వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎకరం భూమి ఉన్న రైతు ఒక రైతు 8 మందికి ఒక్కొక్కరికి 5 గుంటలు చొప్పున ఫామ్ ల్యాండ్ గా పట్టాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండిపడుతోంది. అనుమతులు లేని వెంచర్లపై అధికారులు కొరడా ఝులిపిస్తునే అమాయకులు వారి ఉచ్చులో పడకుండా జాగ్రత్త తీసుకునే అవకాశం ఉంటుంది.

# లంచం ఇస్తేనే ఇసుక పర్మిషన్
# లేకపోతే పర్మిషన్ రాదు అని బెదిరింపులు

- ఇసుక ఇంటికి రావాలన్న చేతులు తడపాల్సిందే
- ఫోన్ పే,గూగుల్ పే ద్వారా చెల్లింపులు
- ఆమడ దూరంలో లబ్ధిదారులు అధికారుల నిర్లక్ష్యమే

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(తీన్మార్ న్యూస్): ఉద్యోగులు, అధికారులను పెంచిపోసిస్తున్న 'అ" వ్యక్తి గత 10 ఎళ్ళుగా తెలంగాణ వ్యాప్తంగా బ్రోకర్లను పెంచి పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కొంతమంది బ్రోకర్లతో కొంత మంది అధికారుల జీవితం (నెల జీతం పక్కన పెట్టినా)మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతుంది. రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో అతనోహొ అధికారుల విదేయుడు. అతను ఎది చెబితే అది క్షణాల్లో చేసేస్తారు ముస్తాబాద్ ఎమ్మార్వో కార్యలయం లోని పలు సెక్షన్ అధికారులు. ఈయన "పతారా" ఎంతంటే మండలం లోని అతని గ్రామంలో ఇసుక ట్రాక్టర్లు నడవాలంటే, అన్నకు ముడుపులు ఇవ్వాల్సిందే. అతను ఎవరో కాదు ముస్తాబాద్ మండలం గ్రామమైన తుర్కపల్లికి చెందిన కర్రోళ్ళ నర్సయ్య. ఓహొట్రాక్టర్ యజమాని, ఈయనకు ముస్తాబాద్ మండలం కార్యాలయంలో జూనియర్ అసిస్టంట్ గా 7 ఏళ్ళు నుండి ఒకే చోట విధులు నిర్వహిస్తున్న రఘు! స్నేహ హస్తం కూడ ఉందనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఇక్కడికి పోస్టింగ్ పై వచ్చే ఎమ్మార్వో నాకు చుట్టాలవుతారు అని ప్రజలకు చెప్తూ అన్ని తానేనని నమ్మిస్తూ అందినకాడికి దోచిపెట్టడం అతని ఆనవాయితీ . అలాగే రఘు అండదండలతో ఇసుక ట్రిప్ పై అదనంగా 200 వసూల్ చేస్తారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్క ట్రిప్పుకు డి.డి 300, కాగా ఏమ్మార్వో ఆఫీసు అధికారులు అనుమతులు ఇచ్చేవి 2ట్రిప్పులు. అంటే ముస్తాబాద్ కార్యాలయంలో చెల్లించాల్సినవి 600 ఉండగా మధ్యవర్తి అయిన నర్సయ్య 1000/-రూ వసూల్ చేస్తున్నట్లు తెలియవచ్చింది వాగులో కూడా డబ్బులు చెల్లించి అదనంగా ట్రిప్పులను కొట్టిస్తాడాని తెలిసింది. ట్రాక్టర్ యజమానులు టోకేన్లు పొందాలంటే నర్సయ్య ఉండాల్సిందే లేదంటే ఇసుక ట్రిప్ లకు అనుమతులు రావని మండలంలో చర్చ జరుగుతోంది. ఇతనికి ఇంత 'పతారా' ఉందంటే అక్షరాల అవినీతి అధికారులేనని అతని గ్రామంలోని ప్రజల అభిప్రాయం. ప్రజల పన్నుల ద్వారా వేతనాలు పొందుతూ, ప్రజలకు సేవలు అందించడానికి నియమించబడ్డ అధికారులు, ఉద్యోగులు ఇలా మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని కొడుకుల కొడుకులకు సరిపడ సంపాదిస్తుంటే అధికారులకు, మధ్యవర్తులకు లంచాలు ఇచ్చుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇంతకంటే ముందు అదే కార్యాలయంలో విధులు నిర్వహించి స్వంత గ్రామంలో మంచి ఇల్లు కట్టుకొని ఫోన్ పే,గూగుల్ పే చేస్తే ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్ళకుండానే రాసేవారని అధికారుల అండదండలతో అనుకున్న చోటుకి బదిలీ తనకి అనుకుల మైన పని మాత్రమే చేసేవాడు. ఇప్పుడతాను పదోన్నతి పొంది జిల్లా కేంద్రానికి వెళ్ళాడని సమాచారం. ఈ విషయంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటపడతాయని కోరుతుంది. మరి అధికారులు స్పందిస్తారా? లేదా తోటి ఉద్యోగిని కాపాడుకుంటారా వేచి చూడాలి. ఇకైనా డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేసి మధ్యవర్తిత్వం లేకుండా ప్రజలకు చేరువలో ఉండాలని మండల ప్రజలు అంటున్నారు. ఇకపైన ఇలాంటివి పునరావృతం కాకుండా చూసే బాధ్యత కూడా ఉందని మండల ప్రజలు తెలిపారు.

# విద్యతోనే మేథో వికాసం
# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి



- కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బోంగ్లూర్ పరిధిలోని ద మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం లో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలంటే పిల్లలు ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

**– బిజెపి మండల అద్యక్షులు తాండ్ర రవీంధర్**





యాచారం, ఫిబ్రవరి 21(తీన్మార్ న్యూస్): యాచారం మండలం లో జరిగె బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలనీ మండల అద్యక్షులు తాండ్ర రవీంధర్ అన్నారు. ఈ సందర్భంగా మండల అద్యక్షులు తాండ్ర రవీంధర్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు యాచారం మండలం మాల్ గ్రామానికి యాత్ర చేరుకుంటుందని, తరువాత యాచారం మండలం కేంద్రంలో జరిగే కార్నర్ మీటింగ్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి గాని, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ గాని, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గాని ఎవరో ఒకరు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. అన్ని గ్రామాలనుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలనీ కోరారు. విజయ సంకల్ప యాత్రకు సంబందించిన గోడ పత్రిక ను విడుదల చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతి గురించి యాచారం పోలీస్ స్టేషన్ హెడ్ కాన్స్టేబుల్ రాములు కి వినతిపత్రం అందజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు నాగిని యాదయ్య, గోగికర్ రమేష్, నక్క శ్రీనివాస్ యాదవ్, విరబొమ్మాల శ్రీనివాస్ గుప్త, మారగోని శేఖర్, గెనమోని పెద్దులు, నాయకులు సాటు మల్లేష్, కొండాపురం నాగరాజు, గడ్డం దయాకర్, సభవత్ గణేష్ నాయక్, భద్రమోని సురేష్, మల్కపురం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఏసిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం ఏసీపీ గా నూతనంగా నియమితులైన కెపివి రాజు ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నాయకులు ఎసిపి తో పలు విషయాలపై చర్చించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో శాంతి భద్రతలను కాపాడేందుకు ఎమార్పీఎస్ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ, చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మొండి గౌరెల్లి తాజా మాజీ సర్పంచ్ బండి మీది కృష్ణ, మేడిపల్లి మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ల జంగయ్య, జోగు కృష్ణ, పెద్దగారి శ్రీకాంత్, జోగు అంజయ్య, చింతల్ల సాయిలు, ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షులు మూలి మహేష్, తధితరులు పాల్గొన్నారు.

# జాపాలలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలో ఎస్సీ కాలనీ (అంబేద్కర్ నగర్) నుండి (హనుమాన్ టెంపుల్) వరకు ఎన్ ఆర్ ఇ జి ఎస్, 5 లక్షల రూపాయలు నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ లట్టు పల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అవుల మల్లేష్, సీనియర్ నాయకులు చేతల సంజీవ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోప్పరి దశరథ ముదిరాజ్, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఓరుగంటి లింగమయ్య గౌడ్, జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్, నాయకులు బోల్గం జంగయ్య యాదవ్, ఆవుల శంకర్, ఆవుల దశరథ, మంధని పరమేష్ యాదవ్, పొలమోని లింగం, సివిల్ ఇంజనీర్ సాయి, గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్. ఐవిటీబి ల పై అవగహన సదస్సు



రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 21 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆరుట్ల గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ మరియు టీబి సుఖ వ్యాధుల పైన అవగాహన సదస్సు గ్రామపంచాయతీ ఆఫీసులో జరిగిన ఈఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ టి రామ్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పైన టీబి వ్యాధి గురించి ఎలా వస్తుందో ఎలారాదు తెలియజేశారు. యువకులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ హాస్పిటల్లో హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అవగాహన సదస్సులో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, యువకులు, ఆశ వర్కర్లు, వై ఆర్ జి కేర్ సంస్థ లింక్ వర్కర్ చిట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల భవన నిర్మాణానికి తీన్మార్ మల్లన్న విరాళం





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అదనపు భవన నిర్మాణానికి కళాశాల పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) తనవంతు భాధ్యతగా రెండు లక్షల పదహారు వేల రూపాయల(రూ 2,16,000) విరాళం చెక్ రూపంలో అందించారు. బుధవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా తీన్మార్ మల్లన్న తన భార్య మమత తో పాటు కళాశాలను సందర్శించి, కళాశాల పూర్వ విద్యార్థుల విరాళాలతో నూతనంగా నిర్మాణం చేస్తున్న పీజీ బ్లాక్ భవనానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ అధ్యాపకులు తీన్మార్ మల్లన్న ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చాగంటి బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ గాజుల రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు కడారు నర్సిరెడ్డి, కొడిమాల కృష్ణ, అయిలయ్య ,బాల్ రెడ్డి, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు



మహబూబ్‌నగర్: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను ఇక నుంచి ప్రజల సమక్షంలో గుర్తించనున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభలు పెట్టి అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందించనున్నారు. ఈ క్రమంలో 2024- 25 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించేందుకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో పనుల ప్రాధాన్యతను గుర్తించేందుకు గ్రామసభలను నిర్వహించనున్నారు. ఈ నెల 22 నుంచి గ్రామగ్రామాన సభలు నిర్వహించి అందులో ప్రజలను భాగస్వామ్యం చేసి అభివృద్ధికి ప్రణాళిక తయారు చేస్తున్నారు. గుర్తించిన పనులను ఈ నెల 31 వరకు ఆన్‌లైన్ (గ్రామ స్వరాజ్) యాప్‌లో నమోదు చేస్తారు. ఇందుకు సంబంధించి ఈ నెల 17 నుంచి 20 వరకు ఎంపీడీఓలు, ఎంపీఓలు శిక్షణ పొందారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ) కోసం పల్లెల్లో సమావేశాలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ఏ పనికి ముందు ప్రాధాన్యం ఇవ్వాలి.. గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి సదరు పంచాయతీకి మంచి గుర్తింపు తీసుకురావడానికి ప్రజలందరి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ ప్రజల ఆమోదం మేరకు పనులను గుర్తించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, పరిశుభ్రత, సుపరిపాలన, బాలబాలికల సంరక్షణ, మహిళా సాధికారత, తాగునీరు, ఉపాధి హామీలో ప్రతి కూలీ కుటుంబానికి వందరోజుల పని కల్పించడం, పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ప్రజలను భాగస్వాములు చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 24న జెడ్పీ హాల్‌లో జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024-25పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జెడ్పీటీసీ సభ్యులు, 29 శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులను గుర్తించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్రణాళిక తయారీలో ప్రజలను భాగస్వాములు చేయాలని, అప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు వస్తున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులకు సంబంధించిన ప్రణాళిక తయారు చేయాల్సి ఉండటంపై ట్రైనర్ నవీద్ అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వచ్చేనెల 13న జెడ్పీ హాల్‌లో నిర్వహిస్తారు. ఆలోగా జిల్లా సమావేశం జిల్లా పంచాయతీ అభివద్ధి ప్రణాళిక (డీపీడీపీ) నోడల్ అధికారిగా జెడ్పీ సీఈవో వ్యవహరిస్తారు. ప్రణాళికలు సిద్ధం చేసి ఫిబ్రవరి 13వ తేదీ లోపు జెడ్పీ సమావే శాన్ని నిర్వహిస్తారు. అందులో ఆమోదించి ఫిబ్రవరి 20లోపు ఆన్‌లైన్ నమోదు చేస్తారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అంశాలను చర్చిస్తారు. అందుకు ఉన్న నిధులతో పాటు అదనంగా మరో 10 శాతం కోరుతూ 15వ ఆర్థిక సంఘ ఉన్నతాధికారులకు నివేదించనున్నార ని తెలిసింది. ఇవి మంజూరైతే ప్రజల సమక్షంలో ప్రాధాన్యత ప్రకారం గుర్తించి పనులను చేస్తారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఉద్యోగావకాశాలు

జడ్చర్ల: కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జడ్చర్ల బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పియాచిన్నమ్మ అన్నారు. కళాశాల సమావేశ మందిరంలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరియర్ గైడెన్స్ సెల్, ఎంటర్ ప్రినర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సంయుక్త ఆధ్వర్యంలో 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో కంటే ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువత కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పట్టు సాధించాలని సూచించారు. అనంతరం హిందూస్థాన్ కోకాకోల బేవరేజెస్ ప్రతినిధి బోధిసత్వ పలు అంశాలపై అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థులకు సర్టిఫికెట్లనుప్రదానం చేశారు. కార్యక్రమంలో నాలెడ్జ్ సెంటర్ రీజినల్ మేనేజర్ సిరాజ్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కోఆర్డినేటర్లు యాద య్య, మంజుల, అధ్యాపకులు సుభాషిణి, వీరప్రతాప్, మాధవి, పాల్గొన్నారు

# 5 నుంచి ఓటింగ్‌యంత్రాల తనిఖీ



మహబూబ్‌నగర్ :రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీని ఈ నెల 5 నుంచి చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అదనపు ప్రధాన అధికారి లోకేష్‌కుమార్ అన్నారు. ఈవీఎంల మొదటి విడత తనిఖీపై ఆయన హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లతో గూగుల్ మీట్ నిర్వహించారు. 5 నుంచి చేపట్టనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీ సందర్భంగా ఎంపిక చేయాల్సిన ఈవీఎంలు, వాటి వినియోగం తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. గతంలో మాదిరిగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవీఎంల మొదటి విడత ఎఫ్ఎల్‌సీ నిర్వహించాలని ఆదేశించారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పిండి వపన్‌కుమార్‌ను నియమిస్తూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు రిజిస్ట్రార్‌గా పనిచేసిన గిరిజ పదవీ విరమణ పొందడంతో ఆమె స్థానంలో పవన్‌కుమార్‌ను నియమించారు. ఈయన అంతకు ముందు పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. పీయూ రిజిస్ట్రార్‌గా పవన్‌కుమార్ నియామకం పట్ల పలువురు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు ఎంపికైన 308 మందికి సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందించారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ కలిసి మహబూబ్‌నగర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 7 బస్సులలో తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శంకర్, పీఓ ఎంహెచ్ఎన్ భాస్కర్‌నాయక్, జిల్లా మలేరియా అధికారి రఫీక్, జరీనాభాను, జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజొన్న కోతలు షురూ..



బాల్కొండ: ఎర్రజొన్న కోతలు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రారంభమయ్యాయి. వాణిజ్య పంట అయిన ఎర్రజొన్న కోతలను ముప్కాల్, మెండోరా, బాల్కొండ మండలాల్లో రైతులు గత రెండు రోజుల నుంచి ప్రారంభించారు. నవంబర్‌లో వేసిన ఈ పంట 120 రోజుల్లో చేతికందుతుంది. ముందస్తుగా సాగు చేసిన రైతులు కోతలు ప్రారంభించారు. ప్రస్తుత సీజన్‌లో ఎర్రజొన్న పంట సాగుకు ముందస్తుగానే ప్రభుత్వం వ్యాపారుల నుంచి బై బ్యాక్ ఒప్పందాలను చేసుకోవాలని సూచించింది. గతంలో ఎర్రజొన్నల కొనుగోలు కోసం రైతులు రోడ్లపై ధర్నాలు చేశారు. ప్రస్తుత ఏడాది ఈ పంటకు ముందస్తుగానే వ్యాపారుల వద్ద రైతులు ఒప్పందాలు చేసుకున్నారు. క్వింటాలుకు రూ. 4వేల నుంచి రూ. 4500 వరకు పలు గ్రామాల్లో వ్యాపారులతో ఒప్పందాలు చేసుకున్నారు. కానీ ఈ ఏడాది మార్కెట్‌లో ఎర్రజొన్నకు డిమాండ్ అధికంగా ఉంది. దశాబ్ద కాలం వరకు రైతులు ముందస్తుగా ఒప్పందాలు చేసుకునే ఈ పంటను సాగు చేశారు. ఆ ఒప్పందాలే రైతుల పా లిట శాపంగా మారాయి. ఒప్పందం చేసుకున్న ధర కంటే ఎక్కువగా మార్కెట్‌లో ధర పలికినా ఒప్పంద ప్రకారం అదే ధరను చెల్లిస్తున్నారు. కొందరు రైతులు ఒప్పందాలు లేకుండా జొన్న పంటను సా గు చేశారు. క్వింటాలుకు రూ. 5 వేల ?వరకు ధరను పొందారు. కానీ వ్యాపారుల సిండికేట్ కావడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. చివరికి క్వింటాలుకు రూ. 1200 తగ్గించారు. దీంతో ప్రభుత్వమే ఎర్ర జొన్న విత్తనాలను సరఫరా చేసి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి**



వేల్పూర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పార్లమెంట్ ఎన్నికల లోగా అమలు చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లక్కోరలో పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవన్నారు. కేవలం 1.8 శాతం ఓట్ల తేడాతో మాత్రమే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే రూ. 14 వేల కోట్ల అప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. హామీల అమలుపై నిలదీస్తే కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పలేక ఆక్రోశంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీ రాష్ట్ర నాయకులు మధుశేఖర్, కోటపాటి నర్సింహానాయుడు, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టుపై అవగాహన కల్పించాలి



ఎదులాపురం: కుష్టు వ్యాధిపై మరింత అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని హమాలీవాడ యూపీహెచ్‌సీలో జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే అనే బాక్టీరియా వల్ల వస్తుందన్నారు. స్పర్శ్ పక్షోత్సవాల్లో భాగంగా ఈ నెల30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కుష్టు నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ గజానన్ మాట్లాడుతూ ఈ వ్యాధికి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. అంతకుముందు మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మహాత్మాగాంధీ చిత్రపటానికి, కుష్టు వ్యాధి కారక సూక్ష్మక్రిమిని కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ హన్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలందరి సహకారంతో కుష్టు నివారణ సాధ్యమవుతుందని వైద్యురాలు నయనత అన్నారు. మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా జైనథ్ గ్రామ పంచాయతీలో కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల భాగంగా అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. గ్రామానికి చెందిన కుష్టు వ్యాధిగ్రస్తురాలిని సన్మానించారు. కార్యక్రమంలో సూజర్‌వైజర్ వేణు, సర్పంచ్ దేవన్న, గణేశ్ యాదవ్, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. బోథ్ గ్రామ పంచాయతీలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు కుష్టు వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ చేశారు. కుష్టు వ్యాధిపై నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. గుంజాల గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హిమబిందు, ఈశ్వరి, విద్యారాణి, ఉపాధ్యాయుడు రాంరావ్, ఉప సర్పంచ్ చంద, ఆశకార్యకర్తలు సత్యశీల, నాగుబాయి పాల్గొన్నారు.

# 'కడెం'కు నిధులొచ్చాయి..



కడెం: కడెం ప్రాజెక్ట్ మరమ్మతు పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. నిర్మల్, మంచిర్యాల జిల్లాల ప్రధాన సాగు నీటి ప్రాజెక్ట్ రెండేళ్లుగా భారీ వరదలతో దెబ్బతింది. గత ప్రభుత్వం ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులను విడుదల చేయకపోవడంతో దెబ్బతిన్న ప్రాజెక్ట్ మరమ్మతులకు నోచలేదు. ఇటీవల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే బొజ్జు ప్రాజెక్ట్ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 29న ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా కడెం ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.5.46 కోట్లు మంజూరు చేస్తున్నట్లు జీవో జారీ చేశారు. కడెం ప్రాజెక్ట్‌కు 2022, 2023 వర్షాకాలంలో వచ్చిన భారీ వరదలకు వరద గేట్లు మోరాయించి ప్రాజెక్ట్ కొట్టుకుపోయో పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిందే. మూడు వరద గేట్ల కౌంటర్‌వెయిట్ కొట్టుకుపోగా ఒక్క గేటుకు మాత్రమే కౌంటర్ వెయిట్ బిగించారు. భారీ వరదల కారణంగా స్పిల్‌వే, అడ్డ గోడలు దెబ్బతిన్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో 15 నంబర్ వరద గేటు కౌంటర్ వెయిట్ గేటు ఎత్తే క్రమంలో విరిగిపడింది. దీంతో లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా గోదావరిలో కలిశాయి. వరద గేట్లకు సకాలంలో లీకేజీల మరమ్మతుల చేపట్టకపోవడంతో ప్రాజెక్ట్ నీటిమట్టం గతేడాది కంటే పది అడుగులు తగ్గింది. దీంతో ఈ ఏడాది యాసంగికి సాగుకు ఆయకట్టుకు నీరందించలేకపోయారు. ప్రభుత్వం నిధులను మంజూరు చేసిన సకాలంలో టెండర్ పూర్తయితే మరమ్మతులు చేపట్టే అవకాశం ఉంది. లేదంటే ఎలక్షన్ కోడ్‌తో జాప్యం ఏర్పడుతుంది. గత ఏడాది క్రితం మంజూరు చేసిన రూ.1.44 కోట్లకు టెండర్ ప్రక్రియ సకాలంలో పూర్తి కాక పనులు చేపట్టలేదు. దీంతో అడ్మిన్ట్రేషన్ పనులను పూర్తి చేసి టెండర్లు ఆహ్వానించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారు. సకాలంలో మరమ్మతు పనులు చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. గతంలో విడుదల చేసిన రూ.1.44 కోట్లతో స్పిల్‌వే, అడ్డ గోడలు, ఇటీవల విడుదల చేసిన రూ.5.46 కోట్లతో రోప్స్, రోలర్స్, కౌంటర్‌వెయిట్స్ పనులు చేపట్టనున్నట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.

# 'దేశ భవిష్యత్ నిర్మాతలు విద్యార్థులే'

మంచిర్యాల: దేశ భవిష్యత్ నిర్మాతలు విద్యార్థులేనని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని వివేక వర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామాజిక చైతన్యానికి, సంఘ సేవలో విద్యార్థి దశ నుంచే భాగస్వాములు కావాలన్నారు. తోటి వారికి సహాయపడేలా కేంద్ర ప్రభుత్వం 1969లో జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందన్నారు. విద్యార్థులు తమ కళాశాల పరిధిలోని గ్రామాలను దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా చొరవచూపాల న్నారు. పారిశుధ్యం, సంపూర్ణ అక్షరాస్యత, వయోజన విద్య, అంటువ్యాధులు, మూఢనమ్మకాలు, జనాభా నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో



కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ డా.చంద్రమోహన్ గౌడ్, ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ తిరుపతి, నిర్మల్ జిల్లా కన్వీనర్ మురళి, ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చోరీలు చేస్తున్న యువకుల అరెస్టు




మెట్‌పల్లి: జల్సాలకు అలవాటు పడి, చోరీలు చేస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రవీందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్‌కు చెందిన గుగ్లావత్ నరేశ్, జరుపుల ప్రకాశ్, గుగ్లావత్ రవిలాల్, గుగ్లావత్ అనిల్ జల్సాలకు అలవాటుపడ్డారు. డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. గత నవంబర్ 10న గ్రామ శివారులో విద్యుత్ మోటార్లు చోరీ చేయడానికి వెళ్తుండగా ఓ ట్రాక్టర్ ట్రాలీ కనిపించడంతో తీసుకెళ్లి, పొదల్లో దాచిపెట్టారు. గడిచిన మూడు నెలల్లో ఆత్మకూర్‌తోపాటు జగ్గాసాగర్, రాఘవపేట, వెల్లుల్ల తదితర గ్రామాల్లో 11 విద్యుత్ మోటార్లను దొంగలించారు. వాటిని నిజామాబాద్‌లో విక్రయించడానికి ట్రాలీలో తీసుకెళ్తుండగా జగ్గాసాగర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. మోటార్లను స్వాధీనం చేసుకొని, వారిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు.

# వినతులు పెండింగ్ ఉండొద్దు

కూసుమంచి: ప్రజలు విన్నవించే సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలని రాష్ట్ర రెవె న్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులు ఆదేశించారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారానికి చెందిన రైతులు 110 ఎకరాల్లో వరి విత్తనాలు వేయగా 60 రోజుల్లోనే కంకులు వచ్చి నష్టపోయామని విన్నవించగా విచారణ చేపట్టి కంపెనీపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డీఏఓ విజయనిర్మలను ఆదేశించారు. అలాగే, రాజుపేట వద్ద నిర్మించిన చెక్‌డ్యాంను సాగర్ నీటితో నింపాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేలా వెంకటరెడ్డి వినతిపత్రం అందజేశారు. అధికారులు విచారణ చేపట్టకుండా ఫ్యామి లీ సర్టిఫికెట్ జారీచేశారని నేలకొండపల్లి మండలం నాచేపల్లికి చెందిన మల్లెల వెంకటాచారి ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టాలని సూచించారు. ఆతర్వాత మంత్రి మాట్లాడుతూ రాజుపేటలోని ఖబరస్తాన్‌కు ప్రహరీ నిర్మించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ భూముల కబ్జాపై సర్వే చేయాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా తీర్థాల, కూసుమంచి ఆలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. తొలుత మంత్రి పొంగులేటి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులతో పాటు విద్యుత్ శాఖ నుండి



మంజూరైన బీమా చెక్కులను అందజేశారు. అనంతరం కూసుమంచి మండలం ధర్మాతండాకు చెందిన విద్యార్థి జర్పుల సింధు రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోమాలోకి వెళ్లగా మంత్రి పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు వైద్యం అందేలా తమ ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలో హెూమియో ఆస్పత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం లింగారంతండాలో జీపీ భవనం, పలుచోట్ల రహదారి నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు.

# అసాధ్యం అనుకున్న వాటిని సాధ్యం చేసిన వ్యక్తి మోడీ..



హైదరాబాద్: మూడోసారి మోడీని ప్రధాని చేసేందుకు సంకల్పించిన యాత్రే విజయ సంకల్ప యాత్ర అని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. అసాధ్యం అనుకున్న వాటిని సాధ్యం చేసిన వ్యక్తి మోడీ అని పేర్కొన్నారు. కారణ జన్ముడు మోడీ అని కొనియాడారు. రాముడు లేడు, రామసేతువు మీదా అంటూ కాంగ్రెస్ నిసిగ్గుగా మాట్లాడుతోందని ఆరోపించారు. నిలువ నీడ లేని వారికి 4 కోట్ల ఇళ్లు కట్టించిన వ్యక్తి మహానుభావుడు మోడీ అని పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు అని చెప్పి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని దుయ్యబట్టారు. సినిమాలో చూపించినట్లు కోడిని దూలానికి వేలాడదీసి భోజనం పెట్టించినట్లు కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ వ్యవహారం ఉందని విమర్శించారు. పేదరికం, పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి మోడీ.. మహిళల కష్టాలు మోడీకి తెలుసని లక్ష్మణ్ తెలిపారు. మోడీ అవినీతి ఆరోపణలు లేకుండా పరిపాలన చేస్తున్నారని.. పేదవాడు దేశ ప్రధాని అయ్యిండు.. దేశం కోసం పని చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్.. కల్వకుంట్ల కుటుంబం కోసం, గాంధీల కుటుంబం కోసం కాంగ్రెస్ పని చేస్తోందని విమర్శించారు. మరోవైపు.. తెలంగాణ రైల్వే కోసం మోడీ రూ. 4500 కోట్లు కేటాయించారని అన్నారు. రాహుల్ గాంధీకి పేదల బ్రతుకుల గురించి తెలియదని లక్ష్మణ్ అన్నారు. జోడోయాత్ర పేరుతో రోడ్లు పట్టుకుని తిరుగుతున్నాడని.. రాహుల్ యాత్ర వల్ల ఉపయోగం లేదని విమర్శించారు. 370 ఆర్టికల్ రద్దు వల్లే అందరూ ధైర్యంగా ఉన్నారన్నారు.

అవినీతి, కుటుంబ పాలన బీఆర్ఎస్ ది.. దాన్ని నమ్మి ప్రజలు మళ్ళీ మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ చచ్చిన పాము.. దాన్ని మెడలో వేసుకునే ఉద్దేశ్యం బీజేపీకి లేదని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీలు చెల్లవని దేశంలో చెల్లెవి మోడీ గ్యారెంటీలేనని పేర్కొన్నారు. కొండా విశ్వేశ్వరరెడ్డి అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి.. అతన్ని లోక్ సభ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

# తెలంగాణ వాసులకు విముక్తి



హైదరాబాద్: దుబాయ్ లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఐదుగురు తెలంగాణ వాసులకు విముక్తి లభించింది. హత్య కేసులో 18 ఏళ్లుగా దుబాయ్ లో సిరిసిల్ల వాసులకు జైలు శిక్ష పడింది. నేపాల్ కు చెందిన వాచ్ మెన్ బహదూర్ సింగ్ హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్నారు. దుబాయ్ కోర్టు తొలుత పదేళ్లు.. ఆ తర్వాత 25 ఏళ్లకు జైలు శిక్ష పెంచింది. నేపాల్ వెళ్లి హతుని కుటుంబసభ్యులకు కెటిఆర్ రూ.15 లక్షల పరిహారం ఇచ్చారు.

స్వయంగా డబ్బులు చెల్లించి క్షమాబిక్ష పత్రం రాయించారు కెటిఆర్. మారిన నిబంధనలతో ఖైదీల విడుదల కు దుబాయ్ కోర్టు అంగీకరించింది. విడుదలకు న్యాయవాదులు అనారోగ్యకారణాలు చూపుతూ మరోసారి ప్రయత్నించారు. అనారోగ్య కారణాలు అంగీకరించి ఏడేళ్ల ముందే దుబాయ్ కోర్టు విడుదల చేసింది. దుబాయ్ నుంచి సిరిసిల్ల, రుద్రంగి, కొనరావుపేట వాసులు వచ్చేశారు. 18 ఏళ్ల తర్వాత కుటుంబసభ్యులను కలుసుకోవడంతో భావోద్వేగానికి లోనయ్యారు. కెటిఆర్ చొరవతోనే దుబాయ్ నుంచి వచ్చామని బాధితులు చెబుతున్నారు.

# డీహెచ్‌పై నిరాధార ఆరోపణలకు మెడికల్ జెఎసి ఖండన




హైదరాబాద్: రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్‌పై చేస్తున్న ఆరోపణలు నిరాధారమంటూ మెడికల్ జేఏసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొందరు అధికారులు తప్పుడు ఆడియోలు సృష్టించి దాన్ని మీడియాలో వచ్చేలా చేసి డీహెచ్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. అవినీతికి పాల్పడే అధికారులు ఏ స్థాయిలో ఉన్నా%ా% సహించేది లేదని అదే సందర్భంలో నిజాయితీగా ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేసే అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులను ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్న అధికారులు వెంటనే తమ పద్ధతిని మానుకోవాలనీ, లేనియెడల వారు తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్న ఒక గిరిజన అధికారికి అవకాశం కల్పించడంతో కొందరు అధికారులు జీర్ణించుకోలేక ఆయనపై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మెడికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు బి. వెంకటేశ్వర్ రెడ్డి, యాద నాయక్, నెహ్రూ నాయక్, సుజాత రాథోడ్, రాబర్ట్ బ్రూస్, రామలక్ష్మి, సాయి రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, కిరణ్ రెడ్డి, సకల రెడ్డి, జ్ఞానేశ్వర్, బీసీ శ్రీనివాస్ కలీముద్దీన్, పాండు నాయక్, తిరుపతి నాయక్, రాజశేఖర్, శిరీష, జమాలుద్దీన్, దేవ్ సింగ్, అనిల్ కుమార్, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# మిగులు భూమి లెక్క తేల్చాలి

హైదరాబాద్: సమగ్ర భూ సర్వే జరిపి ప్రభుత్వ, సీలింగ్, అసైన్డ్, పోడు భూములను అర్హులైన పేదలకు పంచాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో నిర్వహించిన భూ సదస్సులో వక్తలు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పేదలకు ఇండ్ల స్థలాలు, సాగు భూమి పంచాలని పలు తీర్మానాలను ఐక్యవేదిక కన్వీనర్ ఎస్. వీరయ్య ప్రవేశ పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాల్లో 69 భూ పోరాట కేంద్రాల్లో పేదలు గుడిసెలేసుకొని మూడేండ్ల నుంచి నివాసముంటున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పలు భూ కేంద్రాల్లోని గుడిసెలను తొలగించి, పోరాటంలో పాల్గొన్న వారిపై అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపించిందని విమర్శించారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు చోట్ల గుడిసెలను తొలగించి దాడులకు పాల్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారెంటీల్లో ప్రధాన గ్యారంటిగా ఉన్న ఇండ్ల స్థలాల కోసం మాత్రమే తాము పోరాడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న భూ పోరాటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మూడు సార్లు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రెండు సార్లు కలిసి విన్నవించిన సందర్భంలో సానుకూలంగా ఉన్నామని ప్రకటించినా, ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. మహబూబాబాద్ భూ పోరాట కేంద్రంలో గుడిసెలను గత ప్రభుత్వం 18 సార్లు తొలగించిందనీ, కాంగ్రెస్ సర్కార్ 19వ సారి గుడిసెలను నేలమట్టం చేసి అక్రమ కేసులు బనాయించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను రేవంత్ ప్రభుత్వం భవిష్యత్‌లో చేయదని భావిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల స్థలాలు, సాగు భూములను రేవంత్ సర్కార్ అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య మాట్లాడుతూ 11.5 లక్షల ఎకరాల అటవీ భూములను గుర్తించిన గత ప్రభుత్వం కేవలం 4.2 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చిందని తెలిపారు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా అటవీ భూములకు పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర భూసర్వే నిర్వహించి, మిగులు భూమిని పేదలకు భూములు పంచాలనీ, ఇండ్ల నిర్మాణానికి రాష్ట్రం రూ.5లక్షలు, కేంద్రం రూ.10 లక్షలు మొత్తం రూ.15 లక్షలివ్వాలివ్వాలనీ, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం రైతుల నుంచి తీసుకున్న భూములకు పరిహారం చెల్లించాలని రాష్ట్రంలో జరుగుతున్న భూ పోరాటంలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. పట్నం ప్రధాన కార్యదర్శి డిజి. నర్సింహారావు మాట్లాడుతూ ఢిల్లీ రైతుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇండ్ల స్థలాలు, సాగు భూమి కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ భూమి కోసం రాష్ట్రంలో జరుగుతున్న పోరాటంలో మహిళలు వీరోచితంగా పోరాడి జైలుకెళ్లారనీ, వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా భూ కేంద్రాల్లో ఉద్యమాన్ని కొనసాగించాలని సూచించారు. పట్టాలు పురుషుల పేరున కాకుండా మహిళల పేరున ప్రభుత్వం పంచాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరల నేపథ్యంలో పేదలు ఇండ్ల స్థలాలు కొనే పరిస్థితి లేదనీ, అర్హులైన పేదలందరికి పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ 2016లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రంలో 22 లక్షల మంది ఇండ్లు లేని పేదలున్నారనీ, ఇప్పుడాసంఖ్య 30 లక్షలకు చేరుకుందని చెప్పారు. 2015లో ఇచ్చిన జీవో 58 ప్రకారం ఇండ్లు లేని అర్హులైన పేదలందరికి 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద కార్మికులందరికి న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందిచ్చిన హామీలు అమలు చేయకుంటే మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ సర్కార్ సైతం గత ప్రభుత్వం లాగానే నిర్బంధాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. జగిత్యాల భూ పోరాట కేంద్రంలో గుడిసెలేసుకున్న వారిపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దాడులు చేయించి కేసులు బనాయించారని ఆరోపించారు. మంచిర్యాల జిల్లా కోయపోశం గూడెం పోరాటాన్ని ఆదర్శంగా తీసుకుని ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు పోవాలని సూచించారు.



కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నిలువ నీడలేని పేదలకు భూమిపై హక్కుందని చెబుతున్న రాజ్యాంగ సూత్రా లకు భిన్నంగా ప్రభుత్వాలు నిర్బంధాన్ని సాగిస్తున్నాయని విమర్శించారు.

## సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం

# పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

చిత్తూరు: స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని జగన్ సర్కార్ ప్రతిసారీ ప్రకటనలు గుప్పిస్తోంది. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్ముని మాటలను స్ఫూర్తిగా తీసుకున్నామని గొప్పలు చెబుతోంది. ఈ క్రమంలో 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' తరహా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అంటోంది. గ్రామాల్లోని సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ వేగం, నిర్మించిన వాటి నిర్వహణ చూస్తే ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకుల మాటలు, చేతలకు పొంతన లేదని ఇట్టే అర్థమవుతోంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడటం అంటే ఇదేనా? అన్న ప్రశ్నలు రాక మానవు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. స్వచ్ఛభారత్ కింద కేంద్రం ఇచ్చిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించారు. ఈ అంశంపై అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబు తరచూ సమీక్షలు నిర్వహించడంతో యంత్రాంగం ఉరుకులు పరుగులు పెట్టింది. ఆగమేఘాలపై పనులు పూర్తి చేయించి బిల్లులు కూడా మంజూరయ్యేలా అప్పటి ప్రభుత్వం చొరవ చూపింది. ఫలితంగా పల్లెల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన చాలావరకు తగ్గింది. అదే ఒరవడిని ప్రస్తుత పాలకులూ కొనసాగించి ఉంటే జగన్ చెప్పిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కల సాకారమయ్యేది. గ్రామాల్లో కొందరి ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించుకునేంత స్థలం లేకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని నిర్ణయించారు. కేంద్రం కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. రూ.3 లక్షల వ్యయమవుతుందని అంచనా వేయగా 70 శాతం కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్రం చెల్లించేలా అంగీకారం కుదిరింది. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా అప్పట్లో 1,001 పనులు మంజూరయ్యాయి. ప్రస్తుత చిత్తూరు జిల్లాలో 488 చోట్ల నిర్మాణాలు మొదలుపెట్టారు. తెదేపా పాలనలో కొన్నిచోట్ల పూర్తయ్యాయి.



ఈలోపు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పనుల్లో వేగం తగ్గింది. ఇప్పటివరకు 323 సామూహిక మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. రూ.14.64 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేయగా 18 శాతం అంటే కేవలం రూ.2.65 కోట్లు ఖర్చు చేశారు. పనుల పరంగా చూస్తే 66 శాతం జరిగినట్లు ఉన్నతాధికారులకు నివేదించడం గమనార్హం. ఈ లెక్కలు చూస్తే ఎంత డొల్లతనం ఉందో అర్థమవుతోంది. మరోవైపు సామూహిక మరుగుదొడ్లు నిర్మించిన చోట వాటికి తాళాలు వేశారు. నీటి సదుపాయం లేకపోవడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడిచినట్లయింది. చేసిన పనులకు బిల్లులు రానందున పలువురు గుత్తేదారులు పంచాయతీరాజ్ సిబ్బందికి తాళాలు ఇవ్వలేదు. సిమెంటు, ఇసుక, కంకర, ఇటుకల ధరలు గణనీయంగా పెరగడంతో పలువురు మధ్యలోనే పనులు వదిలేశారు. ప్రస్తుత రేట్లకు అనుగుణంగా వ్యయాన్ని పెంచితే పునః ప్రారంభిస్తామని సమాధానమిస్తున్నారు.

# దారంతా దారుణమే!



అమరావతి:అమరావతి నుంచి తుళ్లూరు వెళ్లడానికి సరైన రోడ్డు లేదు. మద్దూరు వద్ద వంతెన లేదు. వర్షం వస్తే రాకపోకలు నిలిచిపోతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని రూ.44కోట్లు మంజూరు చేసి మద్దూరు వంతెన నిర్మాణం ప్రారంభించాం. ఆ రోడ్డు కూడా వేశామని పెదకూరపాడు ఎమ్మెల్యే శంకరరావు జూన్‌లో సీఎం జగన్ క్రోసూరు పర్యటన సందర్భంగా బహిరంగ సభ వేదికగా గొప్పలు చెప్పారు. ప్రస్తుత పరిస్థితి: పెదమద్దూరు వద్ద వంతెన నిర్మాణం ఏడాది కిందట ప్రారంభమైనా ఇంకా పూర్తికాలేదు. మూడు నెలలుగా పనులు కూడా అర్ధంతరంగా ఆగిపోయాయి. ప్రస్తుతం ఉన్న చప్టా ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి. కొద్దిపాటి వర్షం వచ్చి వాగులో ప్రవాహం మొదలైతే రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇదీ అమరావతి-విజయవాడ మార్గంలో పెదమద్దూరు వంతెన దుస్థితి. అక్కడక్కడా కల్వర్టుల నిర్మాణం తప్ప రోడ్డు నిర్మాణం ఇంకా ప్రారంభమే కాలేదు. నిధులు మంజూరై పనులు మొదలైనందున భారీ గోతులు పడినా మరమ్మతు చేసే పరిస్థితి లేదు. గోతుల రోడ్డులోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. అమరావతి- విజయవాడ రహదారిలో తుళ్లూరు నుంచి అమరావతి వరకు 20 కి.మీ రహదారి అభివృద్ధికి రూ.44.18 కోట్లు మంజూరయ్యాయి. పెదమద్దూరు వద్ద వాగుపై నూతన వంతెనతో పాటు రోడ్డు విస్తరణలో భాగంగా కల్వర్టులు నిర్మించాలి. రెండేళ్ల కిందట నిధులు మంజూరైనా ఏడాది తర్వాత పనులు ప్రారంభించారు. కల్వర్టులు, పెదమద్దూరు వంతెన నిర్మాణం ప్రారంభించినా ఒక అడుగు ముందుకు.. మూడడుగులు వెనక్కి అన్న చందంగా పనులు జరుగుతున్నాయి. రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 14 నెలలు పూర్తయినా విస్తరణ పనులు ప్రారంభం కాలేదు. ఇక్కడి పనులు నత్తతో పోటీ పడుతుండడం, నది నుంచి ఇసుక రవాణా చేసే భారీ లారీలు ఈ మార్గంలో రాకపోకలు సాగించడంతో రోడ్డు అధ్వానంగా మారింది. వర్షాకాలంలో గోతుల మధ్య రోడ్డు వెతుక్కోవాల్సిన దుస్థితి. వాస్తవం ఇలా ఉంటే నేతల మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. ప్రపంచ పర్యాటక కేంద్రం, పంచారామ క్షేత్రంగా విరాజిల్లుతున్న అమరావతికి పర్యాటకులు, భక్తులు విజయవాడ వైపు నుంచి పెద్దసంఖ్యలో వస్తుంటారు. దీంతోపాటు సత్తెనపల్లి, పల్నాడు వైపు నుంచి వచ్చేవారు రాజధాని అమరావతి, హైకోర్టు, సచివాలయానికి ఈమార్గంలోనే ప్రయాణిస్తున్నారు. నాలుగేళ్లుగా ఈ రహదారిలో ప్రయాణించే వారు నరకం అనుభవిస్తున్నారు. ఈ మార్గంలో తిరిగే విజయవాడ, గన్నవరం డిపో ఆర్టీసీ బస్సులు సైతం తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. దీంతో ప్రయాణికులకు సమయానికి బస్సులు రాని పరిస్థితి. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ సురేష్‌ను వివరణ కోరగా వర్షం పడిన రోజు మాత్రమే వంతెన నిర్మాణ పనులు నిలిపివేస్తున్నారన్నారు. గుత్తేదారు వేరేచోట నిర్మాణ పనుల్లో ఉండడం వల్ల సిబ్బంది కొరతతో రహదారి నిర్మాణం ఇంకా చేపట్టలేదని చెప్పారు.

# మహమ్మారి ముంచుకొస్తోంది.. మనమెంత సన్నద్ధం




రాజమహేంద్రవరం: కొవిడ్ కొత్త వేరియంట్‌పై జాగ్రత్తగా ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రధాన ఆసుపత్రుల్లో అధికారులు అప్రమత్తమవుతున్నారు. గతంలో కొవిడ్ సేవలందించిన ఆసుపత్రుల్లో పరీక్షలు, మందులు, పడకలు, వెంటిలేటర్లు, ఆక్సిజన్, వైద్యులు, సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు. కొవిడ్ అప్రమత్తత నేపథ్యంలో రాజమహేంద్రవరం, కాకినాడ జీజీహెచ్‌ల్లో ప్రత్యేక వార్డులను అందుబాటులోకి తెచ్చారు. కాకినాడలో 20 ఐసీయూ, 30 ఆక్సిజన్, మరో 10 సాధారణ పడకలతో కూడిన ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. కొవిడ్ లక్షణాలకు సంబంధించి ఇచ్చే అన్ని రకాల ఔషధాలను ఉంచారు. రాజమహేంద్రవరంలో పది పడకల ప్రత్యేక ఐసీయూ వార్డును సిద్ధం చేశారు. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి కొవిడ్ సమయంలో గత అను భవాలను దృష్టిలో పెట్టుకుని మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. గతంలో వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరాకు సంబంధించి కొన్నిచోట్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని అధిగమించేలా అధికారులు చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది. కాకినాడలో 50కేఎల్ లిక్విడ్ ఆక్సిజన్, 1000 ఎల్‌పీఎం పీఎస్‌ఏ ఆక్సిజన్ ప్లాంటులు అందుబాటులో ఉన్నాయి. రాజమహేంద్రవరం సర్వజన ఆసుపత్రిలో 16 కేఎల్ లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు, 1000 ఎల్‌పీఎం పీఎస్‌ఏ ఆక్సిజన్ ప్లాంట్లు ఉన్నాయి. ఇక్కడ 350 పడకలకు ఆక్సిజన్ సదుపాయం ఉంది. రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పీఎస్‌ఏ ప్లాంటు పనితీరును ఇప్పటికీ నిర్ధారించలేదు. ప్రస్తుతం జలుబు, దగ్గు, గొంతునొప్పి, న్యుమోనియా, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో జీజీహెచ్‌లకు రోగులు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాకినాడ జీజీహెచ్‌లో రోజుకు అయిదు వేల పరీక్షలు చేయగల సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ఇక్కడ రోజుకు పది నుంచి 15 నమూనాలను పరీక్షిస్తున్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో రోజుకు 500 పరీక్షలు చేసే ఆర్టీపీసీఆర్ ల్యాబ్ అందుబాటులో ఉంది. ఈ ల్యాబ్‌లో కిట్లకు సంబంధించి ఇండెంట్ పెట్టారు. త్వరలోనే పరీక్షలు ప్రారంభించనున్నట్లు ఆర్‌ఎంవో డాక్టర్ నసీరుద్దీన్ తెలిపారు. అమలాపురంలోని ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌లో పరీక్షలు ప్రారంభించాల్సి ఉంది. 280 వెంటిలేటర్లున్నాయి. వాటి పనితీరును తనిఖీ చేసి సిద్ధం చేయాలి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో 110 వెంటిలేటర్లు, వంద వరకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, మరో వంద సిలిండర్లున్నాయి. ఆసుపత్రి ఆధునికీకరణ సమయంలో వీటిని ఒకే గదిలో చెల్లాచెదురుగా పడేసి ఉంచడంపై అప్పట్లో విమర్శలొచ్చాయి. పరికరాలన్నీ పనిచేస్తున్నాయా లేదా అనే దానిపై చర్యలు చేపట్టాలి.

# అరటి తోట ధ్వంసం.. రూ.40 లక్షల నష్టం

కర్నూలు : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో ఆరెకరాల పొలంలోని అరటి తోటను అధికార పార్టీ నేతలు సుమారు 30 మంది ధ్వంసం చేశారు. ఈ ఘటన బాధితుడు ఖాద్రి రమణగౌడ్ మాట్లాడుతూ తాను రామసుబ్బయ్య దగ్గర 2022లో మూడేళ్ల కాలానికి ఆరెకరాలు కౌలుకు తీసుకున్నట్లు చెప్పారు. కౌలు ఒప్పందం 2025 ఏప్రిల్ నెలాఖరు వరకు ఉందని.. కౌలుకు ఇచ్చిన కొద్ది రోజులకే రామసుబ్బయ్య ఆ పొలాన్ని బగ్గి వీరారెడ్డి, మేకల పావని అనే వారికి ఒక్కొక్కరికి మూడెకరాల చొప్పున అమ్మేశారని చెప్పారు. పొలాన్ని కొనుగోలు చేసిన వీరారెడ్డి, పావనిలు పొలాన్ని ఖాళీ చేయాలని తనను కోరారని.. కౌలు సమయం ఉందని, అరటి పంట కోసం భారీగా పెట్టుబడి పెట్టానని చెప్పడంతో కొద్దిరోజులు నిరీక్షించారని చెప్పారు. కౌలు సమయం పొడిగించాలని, గుత్త చెల్లిస్తానని చెప్పినా వారు నిరాకరించంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించానని తెలిపారు. ఈ క్రమంలోసుమారు 30 మంది వ్యక్తులు ఆరెకరాల్లోని పంటను ధ్వంసం చేశారని.. రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా బాధిత రైతు, ప్రస్తుత భూ యజమాని ఇద్దరూ వైకాపాకు చెందిన వారే కావడం గమనార్హం. గతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పొలంలో కరెంటు పెట్టి తనను చంపేందుకు ప్రయత్నించారని రమణగౌడ్ ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్తు వైరును పొలంలో పెట్టారని... చూసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. సోమవారం కొందరు పంట ధ్వంసం చేస్తుండగా తన కుమారుడు వారిని చూశారని.. పొలంలోకి అడుగుపెడితే పీక కోయండంటూ కొందరు అరవడంతో



భయపడి అక్కడి నుంచి వచ్చేశారని ఆరోపించారు. పంట ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు పత్రం రాసి బండి ఆత్మకూరు పోలీసులకు ఇస్తే వారు కనీసం తీసుకోలేదని రమణగౌడ్ ఆరోపించారు. ఇది సివిల్ వివాదమని, న్యాయస్థానానికి వెళ్లి తేల్చుకోవాలని సూచించారంటూ కన్నీరుమున్నీరయ్యారు. చట్టబద్ధంగా అగ్రిమెంటు రాసుకుని, కౌలు కార్డు కూడా తీసుకుని, ఇ-క్రాప్‌లోనూ తాను కౌలుకు తీసుకున్నట్లు రాయించుకుని సాగు చేస్తున్నానని చెప్పారు. పంట మొత్తం ధ్వంసమై తీవ్రంగా నష్టపోయినా పోలీసులు నిందితులపై కేసు నమోదు చేయలేదని చెప్పారు. దీనిపై బుధవారం ఎస్పీని ఆశ్రయిస్తానని పేర్కొన్నారు. ఈ విషయమై బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ కౌలు పొడిగింపు వివాదం ఇప్పటికే న్యాయస్థానంలో ఉందని.. అందుకే ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని చెప్పామన్నారు.

# అడిగితే నేరమా.. కదిలితే నిర్బంధమా..

గుంటూరు : కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరసనను వివిధ రూపాల్లో తెలియజేస్తున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ధర్నాలు చేయడంతో పాటు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు తామెందుకు సమ్మె చేస్తున్నామనే విషయాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు. సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడిగితే అరాచకంగా కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారని, నిరసనకు కదలితే నిర్బంధిస్తున్నారని విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెని కొనసాగిస్తామని నినాదాలు చేశారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు 8వ రోజూ ధర్నా నిర్వహించారు. రోడ్డు పక్కన వంటా- వార్పు నిర్వహించారు. తాడికొండలో అంగన్‌వాడీల ఆందోళనకు తెదేపా, జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. తాడికొండ నియోజకవర్గ సీపీఐ సమన్వయకర్త ముప్పాళ్ల శివశంకరరావు, మండల తెదేపాఅధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు మేడికొండూరు, ఫిరంగిపురంలో అంగన్‌వాడీల ధర్నా శిబిరాలను సందర్శించి వారికి



సంఘీభావం ప్రకటించారు. మేడికొండూరు ప్రధాన కూడలిలో అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. రాజధాని ప్రాంతం తుళ్లూరులో అంగన్‌వాడీ సిబ్బంది ప్రభుత్వ వైఖరికి నిరసనగా జోలె పట్టి బిక్షాటన చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వేసిన తాళాల తొలగింపు కార్యక్రమాన్ని ఐసీడీఎస్ పర్యవేక్షకులు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కొనసాగించారు.

# చీకట్లో మరమ్మతులు.. నాణ్యతకు తిలోదకాలు..!



కూర్మన్నపాలెం:జీవీఎంసీ అధికారులు మరమ్మతు పనుల పేరిట ప్రజాధనాన్ని గుత్తేదారులకు దోచిపెడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా గుత్తేదారులు హడావుడిగా పనులు చేస్తూ.. నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేస్తున్నారు. పనుల ప్రాంతంలో కనీసం అధికారుల పర్యవేక్షణ లేకుండా... గుత్తేదారులు చక్రం తిప్పుతున్నారు. కూర్మన్నపాలెం సమీప వడ్లపూడి ప్రధాన రహదారిలో ఎక్కడికక్కడ గోతులు ఏర్పడడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు అందడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. పనులు దక్కించుకున్న గుత్తేదారుడు మంగళవారం రాత్రి మరమ్మతులు ప్రారంభించారు. రోడ్డుపై ఉన్న గోతుల్లో నీరు చేరి ఉన్నా... అవేమీ పట్టించుకోకుండా బీటీ లేయర్ వేస్తున్నారు. కనీసం జీవీఎంసీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంపై స్థానికులు నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు సమాచారం లేకుండా పనులు చేపట్టడంతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించి... ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పనులు పర్యవేక్షించాలని నివాసితులు కోరుతున్నారు. గతంలో రూ.51 లక్షలు వెచ్చించినా: ఇదే రహదారికి మూడేళ్ల కిందట రూ.51 లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టారు. రహదారిని మూడు భాగాలుగా విభజించి రూ.20 లక్షలు, రూ.20 లక్షలు, రూ.11 లక్షలు వేర్వేరుగా మంజూరు చేశారు. అలా మూడుసార్లు చేపట్టిన పనులకు ఎమ్మెల్యే మూడుసార్లు శంకుస్థాపనలు చేశారు. మరమ్మతులు పూర్తయిన కొద్ది నెలలకే మళ్లీ రోడ్డుపై గోతులు ఏర్పడ్డాయి. నాటి నుంచి ప్రజలు గోతుల దారిలోనే ప్రయాణిస్తూ.. అవస్థలు పడ్డారు. మళ్లీ ఇప్పుడు నామమాత్రంగానే పనులు చేపట్టడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మొత్తంలో నిధులు వృథా చేస్తున్నా.. పూర్తిస్థాయిలో రహదారి నిర్మించకపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల గుండెల్లో టవర్ల గునపం



నంద్యాల: 'విద్యుత్తు' పనులు పచ్చటి పొలాల్లో మంటలు రేపుతున్నాయి. లైన్ల ఏర్పాటుకు భారీ టవర్ల నిర్మాణం పేరుతో పంటలు ధ్వంసం చేస్తున్నారు. భూసేకరణ చేయకుండా.. రైతుల అనుమతి తీసుకోకుండానే పొలాల్లో పనులు చేపడుతున్నారు. సాగులో ఉన్న పంటలను యంత్రాలతో తొక్కిస్తున్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల తీరుతో దిగుబడులు చేతికందకుండా పోతున్నాయని కర్షకులు వాపోతున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని.. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నంది పాడు నుంచి కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఉన్న పవర్ గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్ వరకు టవర్లు ఏర్పాటు చేయాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇందులో భాగంగా 765 కేవీ డబుల్ సర్క్యూట్ లైన్ పనులు చేపడుతున్నారు. తిమ్మనాయునిపేట సమీపంలో ఏర్పాటు చేసిన సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తయ్యే రెండు రకాల విద్యుత్తును రెండు భారీ లైన్ల ద్వారా నన్నూరు వద్ద ఉన్న ట్రాన్స్‌మిషన్ కేంద్రానికి అనుసంధానం చేయాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇక్కడి నుంచి రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల అవసరాలకు విద్యుత్తును పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లి, పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు మండలాల్లోని సుమారు 30 గ్రామాల పరిధిలో 112 కి.మీల పొడవున టవర్లు నిర్మించి ప్రత్యేక లైను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. టవర్ల ఏర్పాటుకు గుర్తించిన భూముల్లో పనులు ప్రారంభించారు. పాణ్యం మండలం మద్దూరు, అనుపూరు, బలపనూరు, కౌలూరు, కొండజూటూరు, దుర్వేసి, గడివేముల ప్రాంతాల్లో మార్కింగ్ వేస్తున్నారు. టవర్ల నిర్మాణానికి కనిష్ఠంగా ఏడు సెంట్ల భూమి అవసరం అవుతుంది. ఇందుకోసం పొక్లెయిన్లతో పొలాల్లో ఇష్టానుసారం తవ్వేస్తున్నారు.

# అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కానీయద్దు

నరసరావుపేట: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం దుర్వినియోగం కాకుండా చూడాలని కలెక్టర్ శివశంకర్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చట్టాన్ని అవసరమైన పరిస్థితుల్లోనే వినియోగించేలా కమిటీ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మూడేళ్లలో చట్టం కింద ఎక్కువగా కేసులు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలని చెప్పారు. మంచి వాతావరణం ఏర్పడేలా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని తెలిపారు. కమిటీ సభ్యులకు అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కల్పించేందుకు నిష్ణాతులైన వక్తలతో తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సభ్యులు కోటప్పకొండలో దుకాణ సముదాయంలో ఎస్సీలకు దుకాణాలు కేటాయించాలని కోరారు. రెంటచింతల పొలం విషయంలో వేసిన విచారణపై ప్రశ్నించారు. ఎండుగుంపాలెం గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, ఈ కారణంగా ఆటో ఛార్జీలు




ఎక్కువచెల్లించాల్సి వస్తోందని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఓబుల్‌నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మూతపడిన 10 కోట్ల బ్యాంకు ఖాతాలు..
# క్లెయియ్ చేయకుండా మిగిలిన రూ.12 వేల కోట్లు



ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడంలో భారత ప్రభుత్వ జన్ ధన్ యోజన చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ స్కీమ్ విజయవంతానికి జన్ ధన్ ఖాతాలు గణనీయంగా దోహదపడ్డాయి. ఇప్పుడు దేశంలో దాదాపు 51 కోట్ల జన్ ధన్ ఖాతాలు ప్రారంభించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాచారం. కానీ, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వీటిలో దాదాపు 20 శాతం ఖాతాలు అంటే దాదాపు 10 కోట్లకు పైగా ఖాతాలు మూతపడ్డాయి. ఈ ఖాతాల్లో దాదాపు రూ.12,779 కోట్లు ఉన్నాయి. ఈ మొత్తంపై క్లెయిమ్ చేయడానికి ఎవరూ లేరు. డిసెంబర్ 6వ తేదీ వరకు వివిధ బ్యాంకుల్లో మొత్తం 10.34 కోట్ల ఖాతాలు మూతపడ్డాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరాద్ రాజ్యసభలో తెలిపారు. వీటిలో 4.93 కోట్ల ఖాతాలు మహిళలకు చెందినవి. బ్యాంకుల నుంచి అందిన సమాచారం ప్రకారం దేశంలో దాదాపు 51.11 కోట్ల పీఎం జన్ధన్ ఖాతాలు ఉన్నాయని, అందులో 20 శాతం డిసెంబరు 6 వరకు నిష్క్రియంగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఇతర బ్యాంకింగ్ ఖాతాల్లో కూడా క్లోజ్డ్ అకౌంట్లు 20 శాతం మాత్రమే ఉన్నాయని కరద్ తెలిపారు. దాదాపు రూ.12,779 కోట్లు ఇప్పటికీ క్రియారహిత జన్ ధన్ ఖాతాల్లోనే ఉన్నాయి. ఈ ఖాతాల్లోని మొత్తం డిపాజిట్లలో ఇది దాదాపు 6.12 శాతం. క్లోజ్డ్ అకౌంట్లపై కూడా వడ్డీ వస్తోందని చెప్పారు. ఇలాంటి ఖాతాల సంఖ్యను తగ్గించేందుకు బ్యాంకులు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. వీటిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. జన్ ధన్ ఖాతాల్లో 55.5 శాతం మహిళలదేనని ఆర్థిక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ట్విటర్లో రాసింది. నవంబర్ 22 వరకు ఈ ఖాతాల్లో రూ.2.10 లక్షల కోట్లు జమ అయ్యాయి.

కానీ, 4.30 కోట్ల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా లేదు. జన్ ధన్ ఖాతాల్లో కనీస మొత్తం ఉంచాల్సిన అవసరం లేదు. మార్చి 2023 నాటికి మూసివేయబడిన ఖాతాల్లో దాదాపు రూ.42,270 కోట్లు పడి ఉన్నాయని కరాద్ గతంలో పార్లమెంటుకు తెలిపారు. ఏడాది క్రితం ఈ సంఖ్య రూ.32,934 కోట్లు. ఈ ఖాతాల యజమానులను గుర్తించేందుకు ఆర్బీఐ పలు చర్యలు చేపట్టిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు మూసివేయబడిన ఖాతాల మొత్తం డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్లో జమ చేయబడుతుంది. ఆర్బీఐ ప్రకారం, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంకుల్లో ఇటువంటి డబ్బు ఎక్కువగా డిపాజిట్ చేయబడింది.

## మరోసారి తెరపైకి 'మూన్ లైటింగ్'..
# ఏడాదికి రూ.2 కోట్లు సంపాదించిన ఐటీ ఉద్యోగి!

మూన్ లైటింగ్ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఒకే సమయంలో ఒకటికి మూడు ఉద్యోగాలు చేసి కోట్లు సంపాదించిన ఉద్యోగి భాగోతం వెలుగులోకి వచ్చింది. 2021 నుంచి మూన్లైటింగ్కు పాల్పడ్డ ఉద్యోగి ఏడాదికి రూ.2.5 కోట్లు సంపాదించాడు. పైగా మూడో ఉద్యోగం సైతం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇంతకీ ఆ ఉద్యోగి ఎవరు? మూడు ఉద్యోగాలు ఎలా చేశాడు? మూన్లైటింగ్! టెక్నాలజీ రంగానికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. కోవిడ్-19 విజృంభిస్తున్న సమయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఉద్యోగులకు ఇంటి వద్ద నుంచి పనిచేసుకునే అవకాశాన్ని కల్పించాయి. దీన్ని ఆసరగా చేసుకున్న ఉద్యోగులు పగలు ఒక సంస్థలో రాత్రి మరో సంస్థలో పనిచేస్తూ రెండు చేతులా సంపాదించారు. దీంతో ప్రొడక్టివిటీ తగ్గడం, ఉద్యోగుల పీఎఫ్ అకౌంట్లు లావాదేవీలు భారీ స్థాయిలో జరగడంతో కంపెనీలు ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించాయి. భారీ ఎత్తున లేఆఫ్స్ ప్రకటించాయి. నాటి నుంచి నియమాకాల విషయంలో హెచ్ ఆర్ విభాగం నిపుణులు కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలో కాలిఫోర్నియాకు చెందిన ఐటీ ఉద్యోగి నికోలస్ ఫ్లెమ్మింగ్ తాను మూన్లైటింగ్కు పాల్పడ్డట్లు బిజినెస్ ఇన్సైడర్తో తన అనుభవాల్ని పంచుకున్నాడు. 2021 నుండి వర్క్ ఫ్రం హెూమ్ చేస్తున్న నికోలస్.. ఏకకాలంలో రెండు ఉద్యోగాలు చేసేవాడు. అది సరిపోదన్నట్లు మూడు ఉద్యోగంలో చేరాడు. కానీ మూడింటిని చేయడం కష్టమని భావించి అందులో ఒక జాబ్ను వదిలేశాడు. వారానికి 40 గంటలు పనిచేసిన నికోలస్ ఒక కంపెనీలో ఆఫీస్ వర్క్ చేస్తుంటే.. మరో వర్క్లో కేవలం



జూమ్ మీటింగ్స్లో ఎక్కువగా పాల్గొనడం వల్ల రెండు ఉద్యోగాల్ని మేనేజ్ చేయడం పెద్దగా కష్టంగా అనిపించలేదు. అయితే తాను మూన్ లైటింగ్ చేసేందుకు చేసేందుకు తన మాజీ బాస్ ప్రోత్సహించడాని, అతని ద్వారానే మరో సంస్థలో ఉద్యోగం సంపాదించుకున్న విషయాన్ని గుర్తు చేశాడు. అదే సమయంతో తాను మూన్లైటింగ్కు పాల్పడ్డుతునట్లు తన రెండో బాస్ గుర్తించాడు. కానీ నేను సంస్థకు కావాల్సినట్లుగా పనిచేసినంత కాలం ఆ విషయం (మూన్లైటింగ్) గురించి పెద్దగా మాట్లాడడు. డెడ్లైన్లోపే పని పూర్తి చేస్తున్నా. నా వల్ల సంస్థకు లాభం.. నాకూ లాభం. అందులో తప్పేం లేదు కదా. పైగా మూన్ లైటింగ్ వల్ల వృత్తి నైపుణ్యాలలో కొత్త కొత్త మెళుకువలు నేర్చుకోవచ్చు. దాన్ని నేను తప్పుపట్టను.

## మీకు ఓటర్ కార్డు లేదా..? ఇదే బెస్ట్ ఛాన్స్..
# ఈ అవకాశం అస్సలు మిస్ కావొద్దు



ప్రజలు తమ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించింది ఎన్నికల సంఘం. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎత్తారు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వం.. ఇప్పుడు మరోసారి ఓటరు నమోదు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చింది. త్వరలో లోక్సభ, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కొత్త ఓటర్ల ప్రక్రియ నమోదుకు శ్రీకారం చుట్టారు. 18 ఏండ్లు నిండే యువతకు ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొని.. 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండే వారు ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 20 నుంచి ఇప్పటికే ఉన్న ఓటర్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నమోదుతోపాటు బోగస్ ఓట్ల తొలగింపు కూడా చేపట్టనున్నారట. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జనవరి 6న ముసాయిదా జాబితాను, అదేవిధంగా ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 8 నాటికి పూర్తి చేసి రిలీజ్ చేస్తారు. ఈ సారి ఓటు నమోదుపై పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించనున్నారట. ఓటు హక్కు ఆవశ్యకతను తెలుపుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారు. ఓటర్ నమోదులో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించనున్నారు. ఓటు నమోదు కోసం బీఎల్ఓలతో పాటు ఆన్లైన్లోనూ పేర్లు నమోదు చేసుకోవచ్చు. అర్హులైన యువత ఓటు నమోదు చేసుకునేలా విద్యాసంస్థల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఓటు కోసం కళాశాలలోనే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోబోతున్నారట.

కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫారం-6 ఉపయోగించాలి. దీనికి రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు జతపరిచి సబ్మిట్ చేయాలి. ఓటర్ కార్డులో పేరు, పుట్టిన తేదీల్లో తప్పులను సవరించేందుకు ఫారం-8ను ఉపయోగించాలి. ఇందుకోసం 10వ తరగతి మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్లలో ఏదో ఒకటి జతపర్చాలి. అదేవిధంగా అడ్రస్ మార్చేందుకు ఫారం- 8%ూ%ను ఉపయోగించాలి. గత చిరునామాతో ఉన్న గుర్తింపు కార్డు జిరాక్స్, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని జత చేసి అర్జీ పెట్టాలి.


## 37,490 మెగావాట్ల సోలార్పార్క్లు..
# ఏయే రాష్ట్రాల్లో ఎంతంటే..



దేశవ్యాప్తంగా పరిశ్రమలు, గృహావసరాలకు విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. కానీ అందుకు సరిపడా కరెంట్ తయారవడం లేదు. సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికి బదులుగా పునరుత్పాదక వనరుల నుంచి విద్యుత్ను తయారుచేయాలని చాలాకాలంగా అవగాహన కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ఈ ఏడాది నవంబర్ 30 వరకు 37,490 మెగావాట్ల సామర్థ్యం గల మొత్తం 50 సోలార్ పార్కులకు ఆమోదం తెలిపినట్లు మంగళవారం పార్లమెంటులో వెల్లడించారు. ప్రభుత్వం 40 గిగావాట్ల సామర్థ్యంతో సోలార్ పార్కులు, అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్రాజెక్ట్ల అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తోందని పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్కె సింగ్ పార్లమెంట్లో తెలిపారు. న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఈ పథకం కింద నవంబర్ 30 నాటికి దేశంలోని 12 రాష్ట్రాల్లో 37,490 మెగావాట్ల సామర్థ్యంతో 50 సోలార్ పార్కులను మంజూరు చేసినట్లు సింగ్ చెప్పారు. ఇప్పటికే 10,401 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 19 సోలార్ పార్కులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రాల వారీగా గుజరాత్లో సుమారు 12,150 మెగావాట్ల సోలార్ పార్క్ ప్రాజెక్టులు మంజూరు అయ్యాయి. ఆ తర్వాత రాజస్థాన్ (8,276 మెగావాట్లు), ఆంధ్రప్రదేశ్ (4,200 మెగావాట్లు), మధ్యప్రదేశ్ (4,180 మెగావాట్లు), ఉత్తర్ప్రదేశ్ (3,730 మెగావాట్లు), కర్ణాటకలో 2,500 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్పార్క్లు మంజూరయ్యాయని మంత్రి చెప్పారు. జార?ండ్లో 1,089 మెగావాట్లు, మహారాష్ట్రలో 750 మెగావాట్లు, కేరళలో 155 మెగావాట్లు, ఛత్తీస్గఢ్లో 100 మెగావాట్లు, మిజోరాంలో 20 మెగావాట్ల సోలార్ పార్క్ ప్రాజెక్టులు కూడా మంజూరైనట్లు వివరించారు.

## కొవిడ్ జేఎన్ 1 వేరియంట్ వల్ల ప్రమాదం లేదు..
# ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి


**న్యూఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా ప్రబలుతున్న కొవిడ్-19 ఓమిక్రాన్ సబ్ వేరియంట్ జేఎన్ 1 వేరియంట్ పై ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా వ్యాఖ్యలు చేసింది. జేఎన్ 1 కరోనావైరస్ జాతి ప్రజారోగ్యానికి పెద్దగా ముప్పు కలిగించదని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. జేఎన్ 1 సబ్ వేరియంట్ వల్ల ఎదురయ్యే ప్రజారోగ్య ప్రమాదం తక్కువగానే ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా వేసింది. కొవిడ్ బీఏ 2.86 జాతికి చెందిన సబ్ వేరియంట్ జేఎన్ 1 అని ఆ సంస్థ వర్గీకరించింది. ప్రస్తుతం ఉన్న కొవిడ్ వ్యాక్సిన్లు కొవిడ్ -19 జేఎన్ 1 వైరస్ వల్ల మరణాల నుంచి రక్షణను కొనసాగిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ తెలిపింది. యునైటెడ్ స్టేట్స్ లో కొవిడ్ జేఎన్ 1 సబ్ వేరియంట్ 15 నుంచి 29 శాతం ఉందని యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఇతర వేరియంట్లతో పోలిస్తే జేఎన్ 1 ప్రజారోగ్యానికి ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తోందనడానికి ప్రస్తుతం ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ వైద్యనిపుణులు చెప్పారు. కొవిడ్ వ్యాక్సిన్లు అమెరికన్లను జేఎన్ 1 సబ్ వేరియంట్ నుంచి రక్షించగలదని యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ పేర్కొంది. కొవిడ్ -19 జేఎన్ 1 సబ్ వేరియంట్ అమెరికా దేశంలో సెప్టెంబరు నెలలో వెలుగుచూసింది. గత వారం చైనాలో




ఈ కొత్త సబ్ వేరియంట్ ఏడుగురికి సోకిందని తేలింది. కేరళ రాష్ట్రంలో కొవిడ్ జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 115 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మంగళవారం ఒక్క రోజే 142 కేసులు వెలుగుచూశాయి. కొవిడ్ పరీక్షలు పెంచడంతో పాటు ఈ కొత్త వేరియంట్ నివారణకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు అన్ని రాష్ట్రాలు సమాయత్తమయ్యాయి.

## భారత్లోకి యమహా కొత్త బైక్స్..
# ధర రూ.4లక్షలు పైనే!

చెన్నై: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ యమహా రెండు కొత్త బైకులను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఆర్3 పేరిట ఈ కొత్త మోడళ్లను తీసుకొచ్చింది. ఆర్3 మోటార్ సైకిల్ ధరను రూ.4.64 లక్షలు (ఎక్స్షోరూమ్, ఢిల్లీ), ఎంటీ-03 ధరను రూ.4.59 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. జపనీస్ టెక్నాలజీ ఆధారంగా రూపొందిన ఈ రెండు మోడళ్లను పూర్తిగా దిగుమతి చేసి దేశీయంగా విక్రయించనున్నారు. ఎక్స్క్లూజివ్గా బ్లూస్క్వేర్ డీలర్షిప్స్ వద్ద ఇవి లభిస్తాయి.యమహా గతంలో భారత మార్కెట్లోకి తీసుకొచ్చిన ఆర్15ని ఆర్3 పోలి ఉంటుంది. ఇందులో 321 సీసీ లిక్విడ్ కూల్డ్ ట్విన్ ఇంజిన్ అమర్చారు. ఇది 41.4 బీహెచ్పీ పవర్ను, 29.6 ఎన్ఎం టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. సిక్స్ స్పీడ్ గేర్ బాక్స్ ఇచ్చారు. ఎల్సీడీ ఇన్స్ట్రుమెంట్ క్లసర్ ఇచ్చారు. బ్లూటూత్ కనెక్టివిటీ మాత్రం లేదు. పూర్తి ఎల్ఈడీ ల్యాంప్స్తో వస్తోంది. ముందువైపు అప్-సైడ్ డౌన్ ఫోర్క్, వెనుకవైపు మోనోషాక్ సెట్అప్ను అమర్చారు. ముందూ వెనుక డిస్క్ బ్రేకులు ఉన్నాయి. డ్యూయల్ ఛానెల్ ఏబీఎస్ సదుపాయం ఉంది. ఇక ఎంటీ-03 ఎంటీ-15ని పోలి ఉంటుంది. ఇందులో ఎల్ఈడీ




హెడ్ల్యాంప్ ఉంది. ఆర్3 తరహాలోనే ఇందులోనూ ముందువైపు అప్సైడ్ డౌన్ ఫోర్క్, వెనుకవైపు మోనోషాక్ ఇచ్చారు. ఇందులోనూ 321 సీసీ ఇంజిన్ అమర్చారు. ఇది 42 హెచ్పీ పవర్ను, 29.5 ఎన్ఎం టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. 6 స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. మల్టీ ఫంక్షన్ ఎల్సీడీ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. బ్లూటూత్ సదుపాయం లేదు.

## భారీగా పడిపోయిన ఉల్లి ధర..
# వినియోగదారులు హ్యాపీ.. రైతుల్లో ఆందోళన



**న్యూఢిల్లీ:** పెరుగుతున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు సఫలమయ్యాయి. ఉల్లి ఎగుమతులపై నిషేధం తర్వాత 2 వారాల లోపే ఉల్లి ధరలు సగానికి పడిపోయాయి. డిసెంబర్ 7న ఉల్లి ఎగుమతిపై మోడీ ప్రభుత్వం నిషేధం విధించింది. దీని తర్వాత హెూల్సేల్ మార్కెట్లలో ఉల్లి ధరలు దాదాపు 50శాతం పడిపోయాయి. రానున్న వారాల్లో ధరలు స్థిరంగా ఉంటాయని లేదా స్వల్పంగా తగ్గుతాయని వ్యాపారులు తెలిపారు. లాసల్గావ్ %ూవీూజ% వద్ద ఉల్లి సగటు హెూల్సేల్ ధర కిలోకు రూ. 20-21కి పెరిగింది. ఎగుమతి నిషేధం విధించబడటానికి ముందు ఇది కిలోకు రూ. 39-40గా ఉండేది. డిసెంబర్ 7 నుంచి ఉల్లి ధరలు తగ్గుతూ వస్తున్నాయి.

దీంతో వినియోగదారులకు ఊరట లభించగా, రైతులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఉల్లి ఎగుమతి నిషేధం తర్వాత లాసల్గావ్, నాసిక్ జిల్లాల్లోని 17 మార్కెట్ కమిటీలలో ఉల్లి ధర తగ్గడం ప్రారంభమైంది. ఉల్లి ధర క్వింటాల్కు రూ.3 వేల నుంచి రూ.1500కి తగ్గింది. అసలు ధర కూడా భరించలేని స్థాయిలో ఉల్లి ధరలు పడిపోతున్నాయి.

అందుకే నాసిక్ జిల్లా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు పడిపోవడంతో రైతులు ఉల్లిని ఉచితంగా పంపిణీ చేస్తున్న వీడియోలు చాలా వైరల్ అయ్యాయి. ఒక నెల క్రితం కిలో ఉల్లి ధర రూ.35 కంటే ఎక్కువగా ఉంది. ఇప్పుడు హెూల్సేల్ మార్కెట్లో కిలో రూ.20 కంటే తక్కువగా ఉంది. రోజుకు సుమారు రూ. 6 నుండి రూ.7 కోట్ల నష్టంనాసిక్ జిల్లా రైతుల ప్రకారం.. ఉల్లి ధరలు బాగా పడిపోవడంతో రూ. 150 నుండి 200 కోట్ల వరకు నష్టం వాటిల్లింది.

# ఐదేళ్లలో అమెరికా తరహా రహదారులు : గడ్కరీ



తిరువనంతపురం: దేశంలో రహదారులను మరింత మెరుగుపరచనున్నామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. రాబోయే ఐదేళ్లలో అమెరికా తరహా రోడ్లు భారత్లో దర్శనమివ్వనున్నాయని చెప్పారు.ప్రయాణ సమయాన్ని తగ్గించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షల కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ఫలానా కాంట్రాక్ట్ మంజూరు చేయాలని ఏ ఒక్క గుత్తేదారూ తమ వద్దకు రావాల్సిన పనిలేదని, పనుల విషయంలో తాము పారదర్శకంగా ఉంటామని గడ్కరీ చెప్పారు. రహదారి మంత్రిత్వశాఖ, కాంట్రాక్టర్లు, బ్యాంకర్లు ఒక కుటుంబంలా తాము భావిస్తామని పేర్కొన్నారు. అందుకే ఏడు ప్రపంచ రికార్డులు సాధించగలిగామని చెప్పారు. ఈ మేరకు మనోరమ ఇయర్బుక్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు పేర్కొన్నారు. "రాబోయే ఐదేళ్లలో దేశ రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. అమెరికా రహదారులను తలపించనున్నాయి" అని గడ్కరీ చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన ద్వారానే దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం సాధ్యమవుతుందన్నారు. తద్వారా పేదరికాన్ని, నిరుద్యోగాన్ని పారదోలడం వీలు పడుతుందన్నారు. ఆటోమొబైల్ సెక్టార్ మరింత విస్తరిస్తోందని గడ్కరీ చెప్పారు. ఇటీవలే జపాన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీని భారత్ అధిగమించి మూడో స్థానానికి చేరిందన్నారు. ప్రస్తుతం ఆటోమొబైల్ పరిశ్రమ రూ.7.5 లక్షల కోట్లకు చేరిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యధిక జీఎస్టీ ఈ సెక్టార్ నుంచే వస్తోందన్నారు. ఈ రంగంలో 4.5 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగిందన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగం రూ.15 లక్షల కోట్లకు చేరాలన్నదే తన ఆకాంక్ష అని వివరించారు. అన్ని రంగాల్లో భారత్ రాణిస్తోందని, భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. ప్రస్తుత శిలాజ ఇంధనాల స్థానంలో ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు రావాల్సిన అవసరం ఉందని గడ్కరీ అన్నారు. అప్పుడే రూ.16 లక్షల కోట్లుగా ఉన్న దిగుమతుల బిల్లు తగ్గుతుందన్నారు.ఇథనాల్తో నడిచే వాహనాలుి వచ్చాయని చెప్పారు. ఇథనాల్ వినియోగడం వల్ల రైతుల ఆదాయం పెరు గుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గిం చాలన్న లక్ష్యాన్ని నెరవేర్చలేకపోయామన్నారు. ఆటోమొబైల్ ఇంజినీరింగ్, రోడ్ ఇంజినీరింగ్, ప్రజల్లో అవగాహనా లోపం, చట్టాలను ప్రజలు గౌరవించకపోవడం వంటివి ఇందుకు కారణమని గడ్కరీ పేర్కొన్నారు.

### ప్లాస్టిక్ మంచిదికాదని...

# స్టీల్ వాటర్ బాటిల్స్ వాడుతున్నారా?

ఇటీవల కాలంలో ప్లాస్టిక్ బాటిల్స్ మంచిదికాదని స్టీల్ లేదా రాగి వాటర్ బాటిల్స్ వాడుతున్నారు. ఈ ప్లాస్టిక్ బాటిల్స్‌లో వాటర్ ఉంటే ఒక రకమైన వాసన రావడమేగాక ఆరోగ్యానికి పర్యావరణానికి మంచిది కాదని శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో విరివిగా మార్కెట్లోకి వస్తున్న స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిల్స్ వాడుతున్నారు చాలామంది. ఇలాంటి పునర్వినియోగ వాటర్ బాటిల్స్‌ని ఉపయోగించేటప్పుడ తగు జాగ్రత్తుల తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడటం ఖాయం. అందుకు నెట్టింట వైరల్ అవుతున్న.. యూఎస్‌ఏకి చెందిన మహిళ ఉదంతమే ఉదహారణ. ఆమె ఈ పునర్వినియోగ వాటర్ బాటిల్స్‌తో ఎలా అనారోగ్యం పాలైందో టిక్‌టాక్‌లో వివరించింది. మీరు కూడా ఆమెలానే చేస్తున్నట్లయితే అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లే అవుతుంది. అందువల్ల ఈ జాగ్రత్తలు తప్పక పాటించండి. నెట్టింట వైరల్ అవుతున్న వీడియోలో సదరు మహిళ.. ఇలాంటి పునర్వినయోగ స్టెయిన్ లెస్ బాటిల్స్‌నే తాను వాడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అయితే తనకు ఒక రోజు ఉన్నట్లు జలుబు చేసిందిని, తర్వాత ట్యాబ్లెట్లు వేసుకున్నాక తగ్గింది మళ్లీ రెండు రోజులకే జలుబు, దగ్గు రెండు విపరీతంగా వచ్చాయి. దీంతో డాక్టర్లను సంప్రదించి యాంటీబయోటిక్ మందులు వాడింది. త్వరితగతినే కోలుకుంది కూడా. అయితే మళ్లీ వారం రోజులకే మళ్లీ సైనస్ వంటి లక్షణాలతో జలుబు రావడం జరిగింది.

తనకు జలుబు చేయడం అన్నదే చాలా అరుదు అలాంటిది ఇలా తరచుగా ఒక నెలలోనే రెండు మూడు సార్లు జలుబున బారిన పడుతున్నానేంటీ ఏమైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నాయా అని భయపడింది. దీంతో సమస్య ఎక్కడ ఉందా అని చెక్‌చేసుకుంది. వ్యక్తిగత పరిశుభ్రత దగ్గర నుంచి తీసుకునే ఆహార పదార్థల వరకు ఎక్కడ



తలెత్తుంది ఈ సమస్య, దేనివల్ల తనకు ఇలా అయ్యిందని మొత్తం క్షుణ్ణంగా పరిశీలించగా..తాగే వాటర్ సురక్షితంగా ఉందా లేదా అన్న ఆలోచన తట్టింది. వెంటనే బాటిల్స్ అన్ని చెక్‌చేయగా ఆమె తాగే వాటర్ బాటిల్ అడుగున నాచులా ఆకుపచ్చిన బూజు(శిలింధ్రం) ఉండటం చూసి అవాక్కయ్యింది. అన్ని శుభ్రంగా ఉంచే నేను బాటిల్స్ మాత్ర అస్సలు క్లీన్ చేయడం లేదని తెలిసింది.

బహుశా దీని వల్ల ఇన్నిసార్లు జలుబు బారిన పడ్డానని అర్థమయ్యే తక్షణమే వాటిని క్లీన్ చేసినట్లు వివరిం చింది. వారు కూడా ఇలాంటి ఆకుపచ్చ నాచు కారణంగా ఫుడ్ పాయిజినింగ్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి పలురకాల ఇన్ఫెక్షన్లు వస్తాయని చెప్పారు. తాగే నీరు, తీసుకునే ఆహారం విషయంలో బహు జాగ్రత్తగా ఉండాలని సూచించారని పేర్కొంది. ఈస్టీల్ బాటిల్స్ పర్యావరణానికి హితమైనప్పటికీ వాడేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోండి లేదంటే తనలా అనారోగ్య సమస్యలు ఎదుర్కొన వల్సి వస్తుందని చెబుతోంది సదరు మహిళ.

### ఫారిన్ టూర్ ప్లాన్ చేస్తున్నారా.?

# మన కరెన్సీతో పండగ చేసుకోవచ్చు...!

ఫారిన్ టూర్స్ వెళ్లాలనేది చాలా మంది చిరకాల స్వప్నంగా ఉంటుంది. అయితే విదేశీ ప్రయాణాలు అనేసరికి భారీ ఖర్చుతో కూడుకున్న అంశం కావడంతో, ఆసక్తి ఉన్నా ముందడుగు వేయరు. అయితే అమెరికా, యూరప్‌లలో మన కరెన్సీ విలువ తక్కువ కాబట్టి సహజంగా ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే మన కరెన్సీ అధికంగా ఉన్న దేశాలు కూడా ప్రపంచంలో కొన్ని ఉన్నాయని మీకు తెలుసా.? ఇలాంటి దేశాలకు పర్యటన కోసం వెళితే.. తక్కువ ఖర్చులోనే విదేశీ యాత్రలను పూర్తి చేసుకోవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ కరెన్సీ విలువ అధికంగా ఉన్న అలాంటి కొన్ని దేశాలపై ఓ లుక్కేయండి.. ఇండోనేషియాలో మన రూపాయి విలువ 186.46 ఇండోనేషియన్ రూపాయ్‌లతో సమానం. అందమైన ద్వీపాలు, ఉష్ణమండల వాతావారణానికి ఇండోనేషియా పెట్టింది పేరు అంతేకాకుండా భారతదేశానికి దగ్గర్లోనే ఉండడంతో తక్కువ రోజుల్లోనే టూర్‌ను ముగించుకోవచ్చు. ఇక కరెన్సీ విలువ వ్యత్యాసం వల్ల కూడా ఇక్కడ తక్కు ఖర్చులోనే మీ టూర్‌ను పూర్తి చేసకోవచ్చు. మన రూపాయి 49.40 కంబోడియన్ రియాల్‌కు సమానం. ప్రకృతి రమణీయతకు, దేవాలయాలకు పెట్టింది పేరైన కంబొబిడియా పర్యాటకంగా ప్రసిద్ధి చెందిన దేశం. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడికి పర్యాటకులు పెద్ద ఎత్తు వస్తుంటారు. మన కరెన్సీ విలువ ఈ దేశంలో ఎక్కువ కా వడంతో తక్కువ బడ్జెట్‌లో టూర్‌ను పూర్తి చేసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తం గా పర్యాటకానికి పెట్టింది పేరైన దేశాల్లో వియత్నాం ఒకటి. మనరూపాయి 292.87 వియత్నామీస్ డాంగ్‌లతో సమానసం. దీంతో వియత్నంలో టూర్‌ను ఎంచక్కా తక్కువ ఖర్చులోనే పూర్తి చేయొచ్చు. ఎన్నో అద్భుత పర్యాటక ప్రదేశా



లకు పెట్టింది పేరైన వియత్నం ప్రపం చవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను రారమ్మంటూ ఆహ్వానిస్తుంటుంది. తక్కువ బడ్జెట్‌లో ఫారిన్ టూర్ వేయాలనుకునే వారికి శ్రీలంక మరో బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఎన్నో ప్రకృతి రమణీయ ప్రాంతాలకు శ్రీలంక ఫేమస్. భారత్‌కు సమీప దేశం కావడంతో ప్రయాణ ఛార్జీలు కూడా తక్కువగానే ఉంటాయి. ఇక మన రూపాయి 3.93 శ్రీలం రూపాయిల తో సమానం. కాబట్టి తక్కువ బడ్జెట్‌లోనే టూర్‌ను ముగించవచ్చు. భారత్‌కు సమీప దేశమైన నేపాల్‌లో కూడా రూపాయి విలువ అధికంగా ఉంది. ఇక్కడ మన రూపాయి 1.60 నేపాల్ రూపాయిలతో సమానం. ఎన్నో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలకు పెట్టింది పేరైన నేపాల్‌లో పర్యటన మంచి అనుభూతిని ఇస్తుంది. భారత్‌కు అత్యంత చేరువలో ఉన్న ఈ దేశాన్ని తక్కువ బడ్జెట్‌లో సందర్శించవచ్చు.

### జీరా వాటర్‌తో కలిగే

# ప్రయోజనాలు ఏంటో మీకు తెలుసా..?



జీరా లేదా జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిని ప్రతి రోజు తీసుకోవడం ద్వారా మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చని అంటున్నారు. ఇది ఎలా తయారు చేసుకోవాలి..? జీరా వాటర్ తయారు చేసుకోవడానికి స్టవ్ మీద బవుల్ వాటర్, టేబుల్ స్పూన్ జీలకర్ర వేసుకొని మరిగించాలి. తర్వాతా లెమన్ రసం కలుపుకోవాలి. ఇలా రోజు తాగ్గడం వల్ల కలిగే ఉపయోగాలు ఏంటో తెలుసుకుందాం. ఇది మన జీనక్రియ వ్యవస్థను మెరుగుపరచంలో సహాయపడుతుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున జీరా వాటర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడుతుందని ఆరోగ్యనిపుణులు అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంలో జీరా వాటర్ కీలక పాత్ర పోషిస్తుంది. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. దీని కారణంగా అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుంది. ప్రతిరోజు జీరా వాటర్ తీసుకోవడం వల్ల విటమిన్ ఏ, సి లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారు తప్పకుండా జీరా వాటర్ తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జీరో వాటర్ తీసుకోవడం ద్వారా ఐరన్ లెవెల్స్ పెరుగుతాయి. ఐరన్ రక్తహినత సమస్యను రాకుండా ఉండటంలో సహాయపడుతుంది. అధిక కేలరీ సమస్యతో బాధపడుతున్నవారు ప్రతిరోజు జీరా వాటర్ తీసుకోవడం కారణంగా కేలరీతో వచ్చే సమస్య నుంచి బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. డయాబెటిస్ ఉన్నవారు బ్లడ్ షూగర్ సమస్యతో బాధపడుతుంటారు. బ్లడ్ షూగర్ లెవల్స్ ని బ్యాలెన్స్ చేయడంలో జీరా వాటర్ సహాయపడుతుంది. టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ నిర్వహణలో సహాయపడుతుంది.

### ఎన్నికలకు డోనాల్డ్ ట్రంప్ అనర్హుడు

# కొలరాడో కోర్టు స్టన్నింగ్ తీర్పు



డెన్వర్: అమెరికాలోని కొలరాడో రాష్ట్రానికి చెందిన అత్యున్నత న్యాయస్థానం.. మాజీ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు షాకిచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌ను అనర్హుడిగా ప్రకటించింది. స్టన్నింగ్ తీర్పును ఇచ్చిన కొలరాడో సుప్రీంకోర్టు.. దేశ రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. ఈ తీర్పుతో కొలరాడో రాష్ట్రంలో ట్రంప్ తన రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేయడానికి అనర్హుడయ్యారు. కొలరాడో కోర్టు అసాధారణ రీతిలో 4-3 తేడాతో తీర్పును వెలువరించింది. 2021, జనవరి ఆరో తేదీన జరిగిన క్యాపిటల్ హిల్ అటాక్ కేసులో కొలరాడో కోర్టు ఈ తీర్పును ఇచ్చింది. అయితే జనవరి 4వ తేదీ వరకు ఆ తీర్పుపై స్టే ఇచ్చారు. ఈ కేసులో అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు ట్రంప్ టీమ్ లీగల్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. కొలరాడో కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితం అవుతుంది. మిగితా రాష్ట్రాలకు ఈ తీర్పు వర్తించదు. కానీ 2024లో జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయనున్న విషయం తెలిసిందే. అయితే కొలరాడో తీర్పు ఆయన అభ్యర్థిత్వంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి 3వ తేదీ జరగనున్న కొలరాడో ప్రైమరీ ఎన్నికలకు మాత్రమే తాజా తీర్పు వర్తిస్తుంది. ఆ ఎన్నికల్లో రిపబ్లికన్ ఓటర్లు అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకుంటారు. కొలరాడో తీర్పు వల్ల నవంబర్‌లో జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో ప్రభావం ఉండే ఛాన్సు ఉంది. రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం కోర్టు చర్యలు తీసుకున్నది. అయితే క్యాపిటల్ హిల్ దాడితో ట్రంప్ విద్రోహానికి పాల్పడినట్లు కోర్టు ఆరోపిస్తున్నది. బైడెక్ విక్టరీని అడ్డుకుంటూ ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడి చేసినట్లు కోర్టు పేర్కొన్నది.

### గుండె జబ్బులను

# దూరం చేసే క్యారెట్ జ్యూస్..

చలికాలం వచ్చిందంటే మార్కెట్‌లో క్యాబేజీ నుంచి బెల్ పెప్పర్ వరకు అన్ని రకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే క్యారెట్లు మాత్రం సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది పొడవునా మార్కెట్‌లో లభిస్తున్నాయి. కానీ తాజా క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు క్యారెట్ రసం తాగాలి. క్యారెట్‌లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా అధిక ఫైబర్ ఆహారాలు రక్తంలోచక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా క్యారెట్ జ్యూస్ తాగవచ్చు. క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడుతుంది. వీటిల్లో విటమిన్ సి కూడా అధికంగా ఉంటుంది. ఇదిరోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. చలికాలంలో వచ్చే జలుబును తరిమికొట్టేందుకు క్యారెట్ జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగాలి. చర్మ సమస్యలతో ఇబ్బంది పడేవారు క్లియర్ అండ్ పర్ఫెక్ట్ స్కిన్ పొందడానికి క్యారెట్ జ్యూస్ తాగొచ్చు. విటమిన్ సి,బీటా కెరోటిన్ అనే రెండు యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని దెబ్బతినకుండా కాపాడతాయి. విటమిన్ ఎ చర్మానికి సహజమైన కాంతిని తెస్తుంది. క్యారెట్‌లో మంచి మొత్తంలో పొ



టాషియం ఉంటుంది. ఇదిశరీరంలో సోడియం సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. క్యారెట్ జ్యూస్‌లో ఉండే అన్ని పోషకాలు కళ్లకు మేలు చేస్తాయి. క్యారెట్ రసం వయస్సు సంబంధిత ముడతల క్షీణతను నివారిస్తుంది. ఈజ్యూస్‌లో ల్యూటిన్, జియాక్సంతిన్ ఉంటాయి. ఇది కళ్ళు దెబ్బతినకుండా కాపాడుతుంది.

# హెచ్1బీ వీసాలపై అమెరికా గుడ్‌న్యూస్..

అమెరికాలో పనిచేస్తున్న విదేశీ టెక్ నిపుణులకు శుభవార్త. ఇకపై వారు హెచ్1బీ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. అమెరికాలోనే వాటిని రెన్యువల్ చేసుకోవచ్చు. ఇందుకు వీలుకల్పించే పైలట్ ప్రోగ్రామ్‌కు అమెరికా అధ్యక్ష భవనం 'వైట్ హౌస్' ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి నియంత్రణ సంస్థ ఓఐఆర్ఏ (ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ ఎఫైర్స్) ఈ నెల 15న ఆమోదం తెలిపింది. మూడు నెలలపాటు అందుబాటులో ఉండే ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20 వేల మంది విదేశీయులకు హెచ్1బీ వీసాలను రెన్యువల్ చేస్తారు. దీంతో అమెరికాలో పనిచేస్తున్న ఎంతో మంది భారత టెక్ నిపుణులకు లబ్ధి చేకూరుతుంది. అమెరికాలో పనిచేసే విదేశీ ఉద్యోగులకు హెచ్1బీ వీసా తప్పనిసరి. ఇప్పటివరకు ఈ వీసాలు పొందినవారు వాటిని పునరుద్ధరించుకునేందుకు స్వదేశాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పైలట్ ప్రోగ్రామ్ ద్వారా




అమెరికాలోనే హెచ్1బీ వీసాల రెన్యువల్‌కు వీలుకల్పించడంతో విదేశీయులు తమ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.

### జాజికాయలను ఇలా వాడండి చాలు..

# చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



మన వంటింట్లో ఉండే సుగంధ ద్రవ్యాల్లో జాజికాయ కూడా ఒకటి. ఇది మనందరికి తెలిసిందే. మసాలా వంటకాల్లో దీనిని ఎక్కువగా వాడుతూ ఉంటాము. జాజికాయ వంటలకు చక్కటి రుచిని తీసుకురావడంలో ఎంతగానో సహాయపడుతుంది. అలాగే జాజికాయ మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీనిలో ఎన్నో పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఆయుర్వేదంలో కూడా జాజికాయను ఎన్నో అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిత కషాయాన్ని చేసి తీసుకుంటారు. అలాగే పొడిగా చేసి ఔషధంగా వాడుతూ ఉంటారు. జాజికాయ కషాయం వగరుగా, చేదుగా ఉంటుంది. అలాగే వేడి చేసే గుణాన్ని కలిగి ఉంటుంది. అలాగే జాజికాయ ను వాడడం వల్ల శరీరంలో ఉండే ధాతువులు అన్ని చక్కగా పని చేస్తాయి. జాజికాయను వాడడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అనేక సమస్యలు దూరమవుతాయి. జాజికాయను పొడిగా చేసి చిటికెడు మొత్తంలో తీసుకుని పాలల్లో కలిపి చిన్న పిల్లలకు ఇవ్వడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది. ఇలా పాలల్లో కలిపి నెల నుండి రెండు నెలల పాటు ఇవ్వడం వల్ల పిల్లలు బరువు పెరుగుతారు. వారిలో ఎముకలు ధృడంగా అవుతాయి. నడుము నిలబడని పిల్లలకు నడుము చక్కగా నిలబడుతుంది.

# 75 వేల హెక్టార్లలో పంట నష్టం!



బాపట్ల: మిగ్‌జాం తుపానుకు జిల్లాలో 75 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు వివరాలు నమోదు చేసి రైతుల పేర్లు సేకరించారు. తొలుత ప్రాథమికంగా వేసిన అంచనా కంటే ఇది 18 వేల హెక్టార్లకు పైగా తక్కువగా ఉంది. ఆర్‌బీకేల పరిధిలో వ్యవసాయ సహాయకుడు, వీఆర్వోల ఆధ్వర్యంలో పంట నష్ట వివరాల సేకరణకు గడువు పూర్తయింది. పంట నష్టపోయిన రైతుల జాబితాలను రూపొందించే పనిలో ఏవోలు ఉన్నారు. గ్రామ సచివాలయాల్లో బుధవారం నుంచి రైతుల పేర్ల జాబితాలు ప్రదర్శనగా ఉంచుతామని ప్రకటించినా సిద్ధం కావటం అనుమానంగానే ఉంది. చివరి రోజుహడావుడిగా పంట నష్టం వివరాలను బృందాలు సేకరించాయి. తుపాను ప్రభావంతో జిల్లాలో 93,244 హెక్టార్లలో ఆహార, వాణిజ్య పంటలు, 8089 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో అత్యధిక విస్తీర్ణంలో వరి పంట దెబ్బతింది. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసి ఈ-క్రాప్ చేసి పంటల వివరాలను మాత్రమే అధికారులు నమోదు చేశారు. పర్చూరు, అద్దంకి, చీరాల నియోజకవర్గాల్లో రబీలో సాగు చేసిన పొగాకు, మొక్కజొన్న, అపరాలు, వేరుశనగ పంటలు భారీవర్షాలకు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయి దెబ్బతిన్నా ఈ-క్రాప్ చేయకపోవటంతో నేరుగా పంట నష్ట వివరాలు నమోదు చేయటం సాంకేతికంగా సాధ్యపడలేదు. దీంతో మంగళవారం గడువు ముగిసినా 75 వేల హెక్టార్లలో మాత్రమే పంట నష్టం జరినట్లు రైతుల వివరాలు నమోదు చేయగలిగారు. మరో 18,244 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నా వివరాలు నమోదు చేయలేదు.

ఈ నేపథ్యంలో మూడు నియోజకవర్గాల పరిధిలో రబీలో సాగు చేసిన పంటలకు ప్రస్తుతం ఈ-క్రాపింగ్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత మూడు, నాలుగు రోజుల్లో పంట నష్ట వివరాలు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, లంకభూములు రెండు వేల ఎకరాల్లో సాగు చేసిన ఆహార, ఉద్యానపంటలు దెబ్బతిన్నా ఈ-క్రాప్ చేయలేదని వాటి వివరాలను అధికారులు సేకరించలేదు. ఈ రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందే అవకాశం లేదు. తుపానుకు దెబ్బతిన్న మిర్చి, కూరగాయలు, అరటి, పసుపు, పూలతోటలు, పచ్చి మిర్చి 8089 హెక్టార్లకు వరకు ఉన్నాయి.వీటి వివరాలు 95 శాతం సేకరించినట్లు ఉద్యాన శాఖ ఏడీ జెన్నమ్మ తెలిపారు. చివరి రోజు జిల్లా వ్యవసాయాధికారి, ఏడీఏలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. డీఏవో అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో బుధవారం నుంచి ప్రదర్శనగా ఉంచుతామన్నారు. సామాజిక తనిఖీ చేపట్టి ఎవరివైనా నమోదు చేయకుంటే జాబితాలో ఆరైతుల పేర్లు కలిపి ఈ నెల26న తుది జాబితా సిద్ధం చేసి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**